




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 18TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 61 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 18 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 61 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కేరళంకు సీఎం రేవంత్

### నేడు ఆ రాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, మే 17 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేరళం పర్యటనకు వెళ్లారు. సోమవారం ఆ రాష్ట్ర సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారమే బయలుదేరి వెళ్లారు. ఇటు.. రాష్ట్రంలో మే 21 నుంచి జూన్ 1 వరకు జరిగే సరస్వతీ అంత్యపుష్కరాలకు హాజరుకావాలని, మే 23న యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వేద పాఠశాలతో పాటు

➤ 2వ పేజిలో..

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు!

### ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర



న్యూఢిల్లీ, మే 17 సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రం 'సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ ఆర్డినెన్స్, 2026'ను తీసుకొచ్చింది. కోర్టుల్లో పేరుకుపోతున్న

➤ మిగతా 2వ పేజిలో..

## జూన్ 2 నుంచి 2లక్షల మందికి కొత్త పింఛన్లు

### రెండో విడత ఇళ్లూ మంజూరు: మంత్రి వివేక్



మిర్యాలగూడ, మే 17 తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచి రెండు లక్షల మందికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి పింఛన్లు

➤ మిగతా 2వ పేజిలో..



## ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎందుకు బర్తరఫ్ చెయ్యట్లేదు?

### పేపర్ లీకేజీలపై ఎందుకు మాట్లాడడం లేదు: రాహుల్

న్యూఢిల్లీ, మే 17 నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం తీవ్ర స్థాయిలో స్పందించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధరేంద్ర ప్రధాన్ హయాంలో ప్రశ్నపత్రాలు పదేపదే లీక్ అవుతున్నా ఆయన్ను ఎందుకు పదవి నుంచి బర్తరఫ్ చేయడం లేదని ప్రధాని మోదీని నిలదీశారు. అంతేకాక, ప్రశ్నపత్రాల లీకేజీ అంశంలో ప్రధాని ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. "2024లో నీట్ ప్రశ్నపత్రం లీకైంది. పరీక్షను రద్దు చేయలేదు. మంత్రి రాజీనామా చెయ్యలేదు. సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఓ విచారణ కమిటీని వేశారు. మళ్లీ 2026 నీట్ ప్రశ్నపత్రం లీకైంది. పరీక్ష రద్దయింది. మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు. మళ్లీ సీబీఐ విచారణ చేపట్టింది. విచారణకు మరో కమిటీ ఏర్పాటైంది. ఎందుకు ప్రశ్నపత్రాలు పదేపదే లీకవుతున్నాయి?

➤ మిగతా 2వ పేజిలో..

## మూల్యాంకనంలో ఏఐ వాడలేదు

### విమర్శల నేపథ్యంలో సీబీఎస్ఈ బోర్డు వివరణ



న్యూఢిల్లీ, మే 17: సీబీఎస్ఈ 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించలేదని బోర్డు స్పష్టం చేసింది. మూల్యాంకన ప్రక్రియ మొత్తం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆన్ స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలో జరిగిందని వెల్లడించింది. ఈ ఏడాది సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో చాలామంది విద్యార్థులకు ఊహించని విధంగా తక్కువ మార్కులు వచ్చాయి. ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానం వల్లే మార్కులు తగ్గాయని, జవాబు పత్రాలు సరిగా దిద్దలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీబీఎస్ఈ బోర్డు వివరణ ఇచ్చుకుంది. కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కూడా మూల్యాంకన విధానంపై వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. ఓఎస్ఎం విధానంలో తప్పులు జరిగే అవకాశం లేదని, ఇది ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ విద్యా బోర్డులు అనుసరిస్తున్న అత్యుత్తమ విధానమని పేర్కొన్నారు. 'దాదాపు 98 లక్షల జవాబు పత్రాలను ఓఎస్ఎం విధానంలో మూల్యాంకనం చేయగా..13వేల జవాబు పత్రాలకు దిద్దుబాటు, తదుపరి సమీక్ష అవసరమైందని గుర్తించారు. దీంతో వాటిని మాన్యువల్‌గా పరిశీలించారు' అని తెలిపారు. ఐసీఏఐ, ఐబీ, కేంబ్రిడ్జ్ వంటి సంస్థలు

➤ మిగతా 2వ పేజిలో..




## తుఫాన్ ముందు ప్రశాంతత!

- అల్లకల్లోలపు సముద్రంలో ఇరాన్ నౌకలు ఊగిపోతున్నట్టుగా ట్రంప్ ఏఐ చిత్రం
- ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ సిద్ధమవుతున్నారనే విశ్లేషణలు

వాషింగ్టన్, మే 17: హోర్ముజ్ జలసంధిని తెరిచే వ్యవహారం ఎటూ తేలకపోతుండటంతో ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ సిద్ధమవుతున్నారా? ఆయన ఆదివారం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేసిన చిత్రం ఈ వాదనకు బలాన్నిస్తోంది. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో ఇరాన్ నౌకలు ఊగిపోతున్నట్టుగా ఉన్న ఒక కృత్రిమ మేధ(ఏఐ) చిత్రాన్ని ట్రంప్ పోస్టు చేశారు. అందులో 'అమెరికాను మళ్లీ గొప్పగా చేద్దాం (మగా)' నినాదం ఉన్న ఎరుపు రంగు టోపీని పెట్టుకుని, యుద్ధనౌకలో నిలబడి

➤ మిగతా 2వ పేజిలో..

## హోర్ముజ్‌లో నౌకలపై దాడి సరికాదు

### ఐరాసలో ఆందోళన వ్యక్తం చేసిన భారత్

ఐక్యరాజ్యసమితి, మే 17: హోర్ముజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత నౌకాయానానికి ఆటంకం కలిగించడం, వాణిజ్య నౌకలపై దాడి చేయడం, సిబ్బందికి ముప్పు తలపెట్టడం ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితిలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

➤ మిగతా 2వ పేజిలో..



## రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరగాలి

- ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు
- అర్హుల గుర్తింపుకు 4 కేటగిరీల ప్రతిపాదన

హైదరాబాద్, మే 17 రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక జరగాలని, గతంలో జరిగిన అసమానతలు పునరావృతం కాకుండా చూడాలని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పేర్కొంది. ఇటీవల ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో కమిటీ చైర్మన్ కె. కేశవరావు నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్నవారిని గుర్తించడానికి కమిటీ నాలుగు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి మొదటి

➤ మిగతా 2వ పేజిలో..

## భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

- టాటా-డచ్ సంస్థల భాగస్వామ్యంతో గుజరాత్‌లో భారీ కంపెనీ
- డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు.. 17 ఒప్పందాలు
- నెదర్లాండ్స్ పర్యటన ముగించుకొని స్వీడన్ చేరుకున్న భారత ప్రధాని



ది హేగ్, మే 17: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బూమ్‌తో ప్రపంచమంతా సెమీకండక్టర్లు, చిప్‌లకు కొరత ఏర్పడిన నేపథ్యంలో భారత్‌లో సెమీకండక్టర్ల పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందించేందుకు నెదర్లాండ్స్ ముందుకొచ్చింది. భారత పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్, నెదర్లాండ్స్ కంపెనీ ఏఎస్ఎంఎల్ సంయుక్తంగా గుజరాత్‌లోని ధోలేరాలో భారీ సెమీకండక్టర్ కంపెనీని నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాలుగు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శనివారం సాయంత్రం (స్థానిక కాలమానం) నెదర్లాండ్స్‌లో ఆ దేశ ప్రధాని ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు ప్రధానుల సమక్షంలో ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. మొత్తంగా రెండు దేశాల మధ్య వివిధ రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, క్రిటికల్ మినరల్స్, శాస్త్రసాంకేతిక రంగం, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పులు, ఇంధనం, సముద్ర రవాణా, ప్రజా సంబంధాలు తదితర రంగాల్లో పరస్పరం సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. చర్చల అనంతరం ఇద్దరు ప్రధానులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ సంక్షేమం దృష్ట్యా హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని, ఉక్రెయిన్, రష్యాలు వెంటనే యుద్ధాన్ని ఆపేసి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా-ఇరాన్ యుద్ధ వల్ల పశ్చిమాసియాలో ఏర్పడిన కల్లోల పరిస్థితులపై ఆందోళన వ్యక్తంచేశారు. ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం నెదర్లాండ్స్ మద్దతు ప్రకటించింది. 'నెదర్లాండ్స్‌లో నా పర్యటన రెండు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని తెరిచింది. సాధారణ సంబంధాలను అనేక రంగాల్లో వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లింది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తన పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లోని ప్రధాన కంపెనీల సీఈవోలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దాదాపు 300మంది సీఈవోలు పాల్గొన్నారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని మోదీ ఆహ్వానించారు. నెదర్లాండ్స్ పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ ఆదివారం స్వీడన్

➤ మిగతా 2వ పేజిలో..

## కేరళంకు సీఎం రేవంత్



దేవస్థానానికి సంబంధించిన ఇతర పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు రావాలని కోరుతూ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ.. రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరగాలి

➤ మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యంగా, గాయపడిన వారిని రెండో కేటగిరీలో.. జైలుకు వెళ్లిన వారు, కేసు లు ఎదుర్కొన్నవారిని మూడో కేటగిరీలో తీసుకోవాలని సూచించింది. క్షేత్రస్థాయిలో పాల్గొన్న వారికి నాలుగో కేటగిరి ఇవ్వాలని ప్రతిపాదించింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, 1969 ఉద్యమకారులు, ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ, న్యాయవాదుల నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరించిన అనంతరం.. కమిటీ ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించనున్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

## మూల్యాంకనంలో ఏఐ వాడలేదు

కూడా ఓఎస్ఎం విధానాన్నే అనుసరిస్తున్నాయని చెప్పారు. కాగా, ఈ ఫలితాలపై అసంతృప్తిగా ఉన్న విద్యార్థులకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్కాన్ చేసిన కాపీలు, మార్కుల పునఃపరిశీలన చేసుకునేందుకు బోర్డు అవకాశం కల్పించింది. అవసరమైతే రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ప్రతి జావాబు పత్రం నకలుకు రూ.100, ప్రతి ప్రశ్నకు రూ.25 ఫీజు చెల్లించాలని పేర్కొంది. సమీక్ష తర్వాత మార్కులు పెరిగితే ఈ ఫీజు తిరిగి చెల్లిస్తారని పేర్కొంది.

## తుఫాన్ ముందు ప్రశాంతత!

ముందుకు సాగుదామంటూ సంకేతమిస్తున్నట్టుగా ట్రంప్, ఆయన వెనకాల అమెరికా నేవీ అడ్మిరల్ నిలబడి ఉన్నారు. ఈ చిత్రానికి 'ఇది తుఫానుకు ముందు ప్రశాంతత' అని క్యాప్షన్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత "సమయం దగ్గరపడుతోంది. అది చాలా విలువైనది. ఇరాన్ వెంటనే స్పందించి, నిర్ణయం తీసుకుంటే మంచిది. లేకపోతే వారివద్ద ఇకపై ఏమీ మిగలదు" అని హెచ్చరిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు.

### తుపాకులను ఎలా వాడాలంటే..

కలష్నికోవ్, ఇతర మెషీన్‌గన్‌లు, తుపాకులను ఎలా వాడాలనే దానిపై ఇరాన్ ప్రభుత్వ టీవీ వరుసగా కార్యక్రమాలు ప్రసారం చేస్తోంది. ఇరాన్ మిలిటరీకి చెందిన అధికారులు తుపాకుల వాడకంపై శిక్షణ ఇస్తున్న తరహాలో వివరాలు వెల్లడిస్తున్నారు. న్యూస్ యాంకర్లు ఆయుధాలు పట్టుకుని కనిపిస్తున్నారు. అమెరికా మళ్లీ దాడులకు దిగవచ్చని, యుద్ధం కొనసాగవచ్చని ప్రజలను సిద్ధం చేసేందుకే ఈ ప్రసారాలు చేస్తున్నట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, యూఏఈలోని అల్‌ధాఫ్రా ప్రాంతంలో బరకా అణు విద్యుత్ కేంద్రంపై ఆదివారం డ్రోన్ దాడి జరిగింది. రియాక్టర్లకు నష్టం జరగలేదని, రేడియోధార్మికత ఏదీ వెలువడటం లేదని యూఏఈ అధికారులు ప్రకటించారు. యూఏఈలో ఉన్న ఏకైక అణు ప్లాంట్ అయిన బరకా.. ఆ దేశంలో విద్యుత్ అవసరాల్లో 25శాతం తీరుస్తోంది.

### దౌత్యం కోసం పాక్ ప్రయత్నాలు..

ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం దిశగా పాకిస్థాన్ తన దౌత్యప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. ఇటీవలే అమెరికా, ఇరాన్ మధ్య పరస్పరం ప్రతిపాదనలను, డిమాండ్లను చేరవేసింది. పాకిస్థాన్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఇరాన్‌లో చర్చలు జరుపుతున్నారు. ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అరాగ్చీలతో, పార్లమెంటు స్పీకర్ ఘలీబ్‌ఫతో వేర్వేరుగా భేటీ అయ్యారు. కాగా, అమెరికా తాజాగా పలు ఐదు ప్రతిపాదనలు పంపిందని, కానీ అవేమీ ఆమోదయోగ్యంగా లేవని ఇరాన్ మీడియా పేర్కొంది.

## ధర్మేంద్ర ప్రధాన్‌ను ఎందుకు బర్తరఫ్ చెయ్యట్లేదు?

'పరీక్షా పే చర్చ'.. పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీపై మీరెందుకు ఎప్పుడూ మౌనంగా ఉంటున్నారు ? వరుసగా విఫలమవుతున్నా విద్యా శాఖ మంత్రిని మీరెందుకు బర్తరఫ్ చెయ్యడం లేదు? ప్రధాని మోదీ దీనికి సమాధానం చెప్పాలి" అంటూ రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

# భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

చేరుకున్నారు. కాగా, డచ్ ప్రధాన రాబ్ జెట్టెన్‌తో కలిసి ప్రఖ్యాత జలాశయం అఫ్‌స్లుట్‌డెక్ డ్యామ్‌ను మోదీ సందర్శించారు. నీటి నిర్వహణలో ఈ డ్యామ్ ప్రపంచంలోనే ఒక అద్భుతంగా పేరుగాంచింది. ఇది 32 కిలోమీటర్ల పొడవైన డ్యామ్ కమ్ కాజ్‌వే. దీనిని 1932లో నిర్మించారు. ఈ డ్యామ్ ఉత్తర సముద్రాన్ని(వాడెన్ సీ), ఇస్సెల్‌మీర్ మంచినీటి సరస్సును వేరు చేస్తుంది. 90 ఏళ్లుగా వరదల నుంచి నెదర్లాండ్స్‌లోని చాలా భూభాగాన్ని ఈ డ్యామ్ కాపాడుతోంది. సముద్రం మధ్యలో ఈ కాజ్‌వేను 300 ఫీట్ల వెడల్పుతో నిర్మించారు.

### మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారం

నెదర్లాండ్స్ నుంచి స్వీడన్ చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించగానే ఆ దేశానికి చెందిన గ్రిపెన్ యుద్ధ విమానాలు గౌరవ సూచకంగా మోదీ విమానానికి ఎస్కార్ట్‌గా వచ్చాయి. వాటి రక్షణలో మోదీ స్వీడన్‌లోని రెండో అతిపెద్ద నగరం గోతెన్‌బర్గ్‌లో ల్యాండ్ అయ్యారు. ఆయనకు స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెన్‌సన్ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు ద్వైపాక్షి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మోదీకి క్రిస్టెన్?స.. స్వీడన్ అత్యున్నత పురస్కారమైన 'రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్'ను ప్రకటించారు. మోదీకి ఇప్పటివరకు లభించిన అంతర్జాతీయ పౌర పురస్కారాల్లో ఇది 31వది. ఆదివారం సాయంత్రం మోదీకి స్వీడన్ ప్రధాని విందు ఇచ్చారు.

## హోర్ముజ్‌లో నౌకలపై దాడి సరికాదు

➤ మొదటి పేజీ తరువాయి



ఐరాస ఆర్థిక, సామాజిక మండలి(యునెకోసాక్) సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఒమన్ తీరంలో భారతీయ జెండా కలిగిన వాణిజ్యనౌకపై ఈనెల 13న జరిగిన దాడిని ఆయన ప్రస్తావించారు. సోమాలియా నుంచి వస్తున్న ఆ నౌకపై ఎవరు దాడిచేశారనేది స్పష్టం కాలేదు. అయితే, నౌకలోని 14 మంది సిబ్బందిని ఒమన్ అధికారులు కాపాడారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల తాజాగా ఏర్పడిన ఇంధన, ఎరువుల సంక్షోభంపై భారత వైఖరిని సమావేశంలో వివరించినట్టు 'ఎక్స్'లో హరీశ్ పోస్టుచేశారు. కాగా, ఇప్పటి వరకు భారతీయ జెండా కలిగిన రెండు నౌకలపై ఆ మార్గంలో దాడి జరిగింది

## జూన్ 2 నుంచి 2లక్షల మందికి కొత్త పింఛన్లు

➤ మొదటి పేజీ తరువాయి

మంజూరు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో నూతనంగా 2లక్షల మందికి పింఛన్ల మంజూరు కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, వేగవంతంగా దిగుమతులు చేయించేందుకు అధికారులు, మిల్లర్లను సమన్వయం చేస్తూ చర్యలు చేపట్టిందన్నారు. ఈ నెలాఖరులోగా ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా పూర్తయి గృహ ప్రవేశాలు అవుతున్నాయన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ జూన్‌లో ప్రారంభవుతుందని ఆయన తెలిపారు.

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు!

కేసుల భారాన్ని తగ్గించి, సామాన్యులకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. 1956 చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. సుప్రీంకోర్టులో అదనంగా నాలుగు న్యాయమూర్తుల పోస్టులను పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన కొద్ది రోజులకే ఈ ఆర్డినెన్స్ వెలువడడం గమనార్హం.

## పిల్లలే సంపద!


జనాభా వృద్ధి కోసం రాష్ట్రంలో కొత్త కార్యక్రమం

మానవ వనరుల కొరత అధిగమించేందుకు ప్రభుత్వం సమాయత్తం

అమరావతి, మే 17 'పిల్లలే మన సంపద.. వారే మన భవిష్యత్' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త జనాభా నిర్వహణ విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో వేగంగా పడిపోతున్న సంతానోత్పత్తి రేటు.. మున్ముందు తీవ్ర మానవ వనరుల కొరతకు, ఆర్థిక మాంద్యానికి దారితీసే ప్రమాదం ఉందని గుర్తించి.. జనాభా వృద్ధిని ప్రోత్సహించేలా 'పిల్లలే సంపద' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ ఏడాది మార్చి 5న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదా ఆధారంగా ఈ సరికొత్త విధానంపై మరింత లోతుగా చర్చించి అందరి అభిప్రాయం తీసుకుని అమలుచేయాలనేది కూటమి సర్కారు ఆలోచన. ఇందులో భాగంగా ఇకపై జనాభా నియంత్రణకు బదులు, జనాభా వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఇద్దరిని మించి.. మూడో బిడ్డకు జన్మనిస్తే రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 చొప్పున ప్రోత్సాహకాలు అందించాలని యోచిస్తోంది. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ విధానాలు అవలంబించిన చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ, జర్మనీ వంటి దేశాలు నేడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. జనాభా తగ్గడం వల్ల భవిష్యత్‌లో మానవవనరుల కొరత ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున ఈ కొత్త కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వం అంటోంది. ఆర్థిక ప్రగతి కోసం జనాభా వృద్ధి తప్పనిసరని అభిప్రాయపడుతోంది.

## ఆర్థికవృద్ధి చోదకశక్తిగా టెలికం

- ప్రపంచ జీడీపీలో 6.4 శాతం వాటా
- భారత జీడీపీలో టెలికం రంగం వాటా 12-14 శాతం




హైదరాబాద్, మే 17 డిజిటల్ విప్లవం వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో మొబైల్ నెట్‌వర్క్‌లు దేశాల ఆర్థిక వ్యవస్థలకు జీవనాడిగా మారుతున్నాయి. ఒకప్పుడు కాల్స్, సందేశాలకే పరిమితమైన మొబైల్ రంగం ఇప్పుడు సమగ్ర అభివృద్ధికి ఆధారస్తంభంగా నిలుస్తోంది. కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్, ఐవోటీ వంటి ఆధునిక సాంకేతికతల విస్తరణతో మొబైల్ డేటా వినియోగం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో బలమైన, స్థిరమైన కనెక్టివిటీ అవసరం ఏర్పడింది. భవిష్యత్తు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు నెట్‌వర్క్ బలోపేతమే పునాది అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రముఖ మొబైల్ నెట్‌వర్కింగ్ సంస్థ జీఎస్ఎంఏ నివేదిక 'ది మొబైల్ ఎకానమీ-2026' ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2జీ, 3జీ వంటి పాత నెట్‌వర్క్‌లు కనుమరుగవుతుండగా, వేగవంతమైన 5జీ సేవలు పెరుగుతున్నాయి. 2030 నాటికి 2జీ, 3జీ నెట్‌వర్క్‌లు 1 నుంచి 5 శాతానికే పరిమితమవుతాయని నివేదిక అంచనా వేసింది. ఇదే సమయంలో 5జీ విస్తరణ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది. 2030 నాటికి మొత్తం మొబైల్ కనెక్షన్లలో సుమారు 57శాతం 5జీ ఆధారితంగా ఉండే అవకాశం ఉంది. 2025 నుంచి 2030 మధ్య కాలంలో ఈ రంగంలోకి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ పెట్టుబడుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. అయితే, కవరేజీ పెరుగుతున్నప్పటికీ వినియోగంలో ఇంకా గ్యాప్ ఉంది. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 830 కోట్ల జనాభా ఉండగా.. 600 కోట్ల మంది ఇంటర్‌నెట్‌ను వాడుతున్నారు.

### 2030 నాటికి రూ.1,085 లక్షల కోట్లు..

టెలికం, మొబైల్ టెక్నాలజీలు 2025లో ప్రపంచ జీడీపీకి 6.4్న వాటాతో సుమారు 7.6 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక విలువను జోడించాయి. 2030 నాటికి దీనిప్రభావం మరింతపెరిగి ప్రపంచ జీడీపీకి 8.4శాతం వాటాతో రూ.1,085 లక్షల కోట్లు (11.3 ట్రిలియన్ డాలర్లు) ఆర్థిక విలువను జోడించే అవకాశం ఉంది. భారత టెలికం రంగం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా మారింది. టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రకారం దేశంలో మొబైల్ కనెక్షన్లు 125 కోట్ల మార్కును దాటాయి. టెలికం, మొబైల్ రంగాలకు దేశ జీడీపీలో 12-14శాతం వాటా ఉందని 'మనీకంట్రోల్' తెలిపింది. తెలంగాణలో కూడా టెలికం, మొబైల్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. టీ-ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఐటీ కారిడార్లు, స్టార్టప్ కల్చర్, క్లౌడ్ టెక్నాలజీ విస్తరణతో తెలంగాణ డిజిటల్ రాష్ట్రంగా గుర్తింపు పొందుతోంది.

## రేపటి నుంచి ఎండ మంటలే!

- తెలుగు రాష్ట్రాల్లో వడగాడ్పులు
- 23 వరకు గాడ్పుల హోరు
- 45-47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే చాన్స్
- ఇది ఎల్‌నినో సంవత్సరం
- అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి

అమరావతి, విశాఖపట్నం, మే 17: రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండలు మండిపోనున్నాయి. వాయువ్య దిశ నుంచి వీచే వేడి గాలుల ప్రభావంతో ఈ నెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత పెరగనున్నది. ఈ నెల 19 నాటికి మయన్మార్ తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం రానున్నది. ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీంతో వాయువ్య భారతం నుంచి వేడిగాలులు మధ్య, దక్షిణ భారతం మీదుగా బంగాళాఖాతంలోని అల్పపీడనం దిశగా వీయనున్నాయి. ఈ ప్రభావంతో ఏపీలో ఈ నెల 19న 84 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 245 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నెల 20 నుంచి 23 వరకు ఏపీ, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ఆచార్యుడు జీసీహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం వైపుగా వాయువ్య భారతం నుంచి వేడిగాలులు వీస్తాయని దీంతో ఏపీ, తెలంగాణలో అనేక ప్రాంతాల్లో వేడి తీవ్రత పెరుగుతుందని, పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు, అంతకంటే ఎక్కువగా నమోదవుతాయని, ఒకట్రెండుచోట్ల 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ మీడియం రేంజ్ ఫోర్‌కాస్ట్ బులెటిన్‌లో అంచనా వేసిందన్నారు. గాడ్పుల తీవ్రత 25వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో 20 నుంచి 23 వరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా గాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు.

2015 ఎల్‌నినో సంవత్సరంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా 2,300 మంది వడదెబ్బకు గురై మృత్యువాడ పడ్డారన్నారు. ఈ ఏడాది కూడా ఎల్‌నినో సంవత్సరం కావడంతో వడగాడ్పుల ప్రభావం నుంచి ఉపశమనం పొందేలా ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు




ఓదెల/ పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా పాఠశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి ఏసుదాసు ఉపాధ్యాయులు .మల్లయ్య మరియు గణిత ఉపాధ్యాయులు మందల శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొలిపాక అశ్విత, జోయా ఫిర్దోస్ , చీదురు అక్షయ్ అనే విద్యార్థులను అలాగే వివిధ క్రీడాంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ స్థాయికి వెళ్లిన రేండ్ల శ్రావ్య శ్రీ మరియు రేండ్ల సౌమ్యశ్రీలను అభినందిస్తూ శాలువలతో సన్మానించారు అదేవిధంగా శనివారం జరిగిన డ్రాయింగ్, పాటలు, పద్యాల పోటీలలో మొదటి మూడు స్థానాలు సాధించిన కొలిపాక అశ్విత, నిత్యశ్రీ ,చిలుక కావ్యశ్రీ, చిలుక అలంకృతి, పల్లె అస్మిత విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉత్సాహంతో పాఠశాలలో ఎలాంటి పోటీ పరీక్షల్లోనైనా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ప్రధానమైనవేనని తప్పకుండా పిల్లలు కూడా ఇలాగే ముందుకు వెళ్లి ఇంకా ఉత్తమమైన ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో కాదు రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగాపశంస పత్రాలను అందుకున్న శాంకరి, లక్ష్మీ



మంచిర్యాల జిల్లా మందమర్రి మే 17/ అక్షరం న్యూస్ –:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల విద్యా విజయోత్సవాలలో జడ్పీహెచ్ఎస్ ముత్యంపల్లి పాఠశాలలో బయోసైన్స్ టీచరు బంద శాంకరి బెల్లంపల్లిలోని ప్రాథమికొన్నత పాఠశాల రడగంబాల బస్తీ టీచర్ సుంకరి లక్ష్మి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా విద్యాధికారి యాదయ్య చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకన్నారు. శనివారం హైదరాబాదులోని ఎమ్. సి ఆర్. హెచ్ ఆర్ డి లో జరిగిన రాష్ట్ర స్థాయి విద్యా వారోత్సవాలలో విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో "తోలుబొమ్మలాట", ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. అంతరించిపోతున్న కళ ఈ తోలు బొమ్మలాట ద్వార ప్రభుత్వ బడుల గొప్పతనం గూర్చి, ప్రభుత్వం ప్రభుత్వ బడులలో కల్పించే సౌకర్యాల గురించి వివరించడం జరిగినది. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్చాలని తెలిపారు.

## వ్యవసాయ శాఖ పథకాల కొరకు రైతు గుర్తింపు కార్డ్ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి

- ఏవో భాస్కర్



ఓదెల /పెద్దపల్లి మే17(అక్షరం న్యూస్)

వ్యవసాయ శాఖ పథకాల కొరకు రైతు గుర్తింపు కార్డు ఫార్మర్ రిజిస్ట్ర నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల రైతులు తప్పకుండా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటులోని మీ సేవ కేంద్రాల్లో రైతు గుర్తింపు కార్డ్ ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు నమోదు చేసుకోవాలని , రైతు సోదరులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పకుండా రైతు గుర్తింపు కార్డ్ .ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి అని అన్నారు. సంబంధిత రైతు వేదికల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు లేదా అందుబాటు లో ఉన్న మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి కి ఫోన్ కాల్ ద్వారా ఓటిపి చెప్పిన కూడా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. నమోదు చేసుకొని రైతులకు ప్రభుత్వ పథకాలు అందటం లో ఇబ్బందులు వస్తాయి అని తెలిపారు. గడువు తేదీ ముగుస్తుంది కాబట్టి రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి అని కోరారు.రెవెన్యూ గ్రామాల వారిగా ఇంకా నమోదు చేసుకొని రైతుల సంఖ్య. గూడెం 60 మంది గుంపుల 94 ఇందుర్తి 40 కనగర్తి 409 కొలానూర్. 510కొమిర 182 మడక 201. నాంసానిపల్లి.172. ఓదెల 524పోత్కపల్లి263 చానకొండ 176.నమోదు చేసుకోలేదని మీరందరూ తప్పకుండా ఇచ్చిన గడువు లోపల నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ కోరారు

# వడదెబ్బ తో తండ్రి అకాల మరణం



తండ్రికి తలకొరివి పెట్టిన 12 ఏళ్ల కూతురు..

- నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 వైరా ( అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొన్నెబోయిన శ్రీను (40) అనే వ్యక్తి ఈ రోజు ఉదయం వడదెబ్బ తో ఆకస్మికంగా మృతి చెందారు. నిన్నటివరకు తమతోపాటే ఉన్న తండ్రి కళ్లముందే అనంత లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.



**కలచివేసిన దృశ్యం: తండ్రికి తలకొరివి పెట్టిన 12 ఏళ్ల కూతురు..**

మృతుడు శ్రీనుకు భార్య విజయ, ఇద్దరు చిన్న ఆడపిల్లలు శ్రీలక్ష్మి (12), ఉమా మహేశ్వరీ (10) ఉన్నారు. శ్రీను మరణంతో ఆ ఇల్లు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయింది. కాగా, అంత్యక్రియల సమయంలో మృతుడి పెద్ద కుమార్తె శ్రీలక్ష్మి (12) తన తండ్రికి తలకొరివి పెట్టింది. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, కన్నీరు కారుస్తూ ఆ చిన్నారి చితికి నిప్పు పెట్టిన దృశ్యం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

**ఆర్థిక సాయం కోసం ఎదురుచూపులు..**

శ్రీను కుటుంబం అత్యంత నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబం. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండి, కుటుంబాన్ని పోషిస్తున్న శ్రీను రెండు మూడు రోజులుగా వడదెబ్బ తగిలి ఈ రోజు అలాగేపనికి వెళ్లి నీరసించి ఇంటికి వచ్చి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఇద్దరు చిన్న ఆడపిల్లల చదువు, భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.సంపాదించే వ్యక్తిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ నిరుపేద కుటుంబాన్ని, చిన్న పిల్లలను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మానవతా హృదయంతో దాతలు కూడా ముందుకు వచ్చి ఈ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సింగరేణి విశ్రాంతి ఉద్యోగి మందు తాగి మృతి



ఓదెల/ పెద్దపల్లి మే17(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన రాసపల్లి రాజయ్య వయసు 76 సంవత్సరాలు సింగరేణి విశ్రాంతి ఉద్యోగి ముగ్గురు బిడ్డలకు వివాహాలు జరిగాయి ఒక కొడుకు కూడా వివాహం జరిగి గోదావరిఖనిలో ఉంటున్నాడు సొంత గ్రామంలో తన భార్యతో పాటు రాసపల్లి రాజయ్య. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు విపరీతంగా మందుకు బానిసై భార్య మందలించడంతో శనివారం ఉదయం 10 గంటలకు తన ఇంటిలో గడ్డి మందు తాగడంతో కుటుంబ సభ్యులు గమనించి పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ రాత్రి 11 గంటలకు చనిపోయాడని మృతుడి భార్య రాసపల్లి రాజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుపోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపారు

## గోదాంకు తలిస్తున్న మొక్కజోన్నలు




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే18(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ కొత్తగూడ గిరిజన కోఆపరేటివ్ ప్రైమరీ కార్పొరేషన్ సెంటర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లో (30) ట్రాక్టర్లతో 3 మొక్కజొన్న బస్తాలను గూడూరు పిఎసిఎస్ గోదాంకు తరలించడం జరిగినది అని కొత్తగూడ ఎంపీడీవో మీర్జా మునవర్ బేగ్ తెలియపరచడం జరిగినది.ఈరోజు రాత్రి నాలుగు లారీలతో మొక్కజొన్న బస్తాలను గోదాం కేంద్రాలకు తరలించడానికి కోసం నాలుగు లారీలను సిద్ధం చేయడం జరిగినది జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మొక్కజొన్న ప్రోక్యుమెంట్ సెంటర్ లో నిరంతరం మొక్కజొన్న బస్తాలను తరలించుటకు పర్యవేక్షించడం జరుగుతుంది..!!ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు పంచాయతీ కార్యదర్శి దివాకర్ ఏఈఓ రాజు సెంటర్ ఇన్చార్జి శత్రు నాయక్, ఆపరేటర్ బాలు నాయక్ పాల్గొన్నారు..!ల

## సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా మిట్టపల్లి రమేష్ నామినేషన్..



సూర్యాపేట మే 17(అక్షరం న్యూస్ ):

ఈనెల 31న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ అధ్యక్షునిగా నన్ను గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట నరేంద్రుని శ్రీధర్, కుక్కడపు యాదగిరి, మిట్టపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ అధ్యక్ష బరిలో బిక్కు మల్ల కృష్ణ..



సూర్యాపేట మే 17(అక్షరం న్యూస్ ):

సూర్యాపేట పట్టణ అధ్యక్షుడిగా పోటీ చేయుచున్న నాకు ఓటు వేసి గెలిపించాలని బిక్కు మల్ల కృష్ణ తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని అధ్యక్ష పదవికి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్యులు నన్ను గెలిపించినట్లయితే మేనిఫెస్టో విడుదల చేసి ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వీరి వెంట స్వామి బుచ్చయ్య, బిక్కు మల్ల నాగేశ్వరరావు, యుగేందర్, మహంకాళి సోమయ్య, ఉదయశ్రీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు సేవ చేసే అవకాశాన్ని కల్పించండి..



సూర్యాపేట మే 17(అక్షరం న్యూస్ )

:ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్యులకు సేవలు అందిస్తున్నానని సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న నాకు ఓటు వేసి గెలిపించాలని కలకోట లక్ష్మయ్య తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల నామినేషన్ కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సూర్యాపేట అధ్యక్షునిగా నామినేషన్ వేసిన అనంతరం వారు మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడిగా పోటీ చేసిన కొంతమందికి ధనము ఉన్నది కానీ గుణము లేదని, నా వద్ద గుణంతోపాటు ధనం ఉన్నందున సేవ చేసుకునే భాగ్యం కల్పించాలన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మేనిఫెస్టోలో రూపొందించిన అన్ని పనులను నెరవేరుస్తానని తెలిపారు. మేనిఫెస్టోలో లేని అంశాలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని కూడా పరిష్కరిస్తానని తెలిపారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. మీరు వెంట స్వామి బుచ్చయ్య, దేవర్శెట్టి సత్యనారాయణ, చల్లా లక్ష్మయ్య, మంచాల శ్రీధర్, తల్లాడ వెంకటేశ్వర్లు తల్లాడ రమేష్, కలకోట అనిత, దేవర శెట్టి కవిత, కందిబండ చంద్రశేఖర్, గజ్జల రవీందర్, లక్కు మారపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు పాటు పడుతా..



సూర్యాపేట మే 17(అక్షరం న్యూస్ ):

సూర్యాపేట ఆర్యవైశ్యుల అభివృద్ధి కొరకు నా వంతుగా సేవలందిస్తానని వెంపటి పురుషోత్తం తెలిపారు. ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నామినేషన్ వేశారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ గతంలో 14 పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ క్లబ్ లో సేవలు అందిస్తున్నానని తెలిపారు. అందరిలాగా మ్యానిఫెస్టోలు విడుదల చేయకుండా ఒక్కసారి అవకాశం ఇస్తే నేనేంటో చేసి చూపిస్తా అని తెలిపారు. వీరి వెంట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి స్వామి నరసయ్య, వీరవెల్లి రామమూర్తి,యమ రామమూర్తి, గొడిశాల శంకర్, గజ్జి నాగేందర్, వెంపటి శబరినాథ్, గుడిపాటి రమేష్, తవిడిశెట్టి కృష్ణ కుమార్ తదితరులు ఉన్నారు..

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో ప్రేసిక రావు రెండవ స్థానం విజేత




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఎన్ టి పి సి కేంద్రీయ విద్యాలయం చెందిన నడిపల్లి ప్రేసిక రావు బెస్ట్ స్ట్రోక్ లో రెండవ స్థానం ఫ్రీ స్టైల్ విభాగంలో నాలుగవ స్థానం లో విజయం సాధించినట్లు స్విమ్మింగ్ కోచ్ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు రామగుండం ఎన్టీపీసీ కేంద్రీయ విద్యాలయం చెందిననడిపల్లి ప్రేసికరావు అండర్ 10 విభాగంలో స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని బెస్ట్ స్ట్రోక్ విభాగంలో రెండవ స్థానం ఫ్రీ స్టైల్ విభాగంలో నాలుగో స్థానం లో విజేతగా గెలుపొంది పథకాలను అందుకుందని అన్నారు, నడిపెల్లి ప్రైసికా రావు తండ్రి పోలీస్ కానిస్టేబుల్ నడిపల్లి కళ్యాణ్ రావు తన కూతురు స్విమ్మింగ్ పట్ల ఆసక్తి కనబరచడంతో ప్రత్యేక శిక్షణ అందించినట్లు ఆయన వివరించారు.

## సెక్రటేరియట్ సహాయ కార్యదర్శి తీరందాసు యాదగిరికి ఘన సన్మానం

- టీపీయూస్ రాష్ట్ర కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా సంఘం ఆధ్వర్యంలో సత్కారం




రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 17 (అక్షరం న్యూస్): తెలంగాణ సెక్రటేరియట్‌లో సహాయ కార్యదర్శిగా విధులు నిర్వహించి, ఏప్రిల్ 30, 2026న పదవీ విరమణ పొందిన తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం (టీపీయూస్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీరందాసు యాదగిరి ని ఆదివారం అల్కాపురిలోని టీపీయూస్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సంఘం తరపున యాదగిరి కి శాలువా కప్పి, మార్కండేయ స్వామి ఫోటోను జ్ఞాపికగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య, రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీరందాసు యాదగిరి సెక్రటేరియట్‌లో ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా సేవలందిస్తూ ఉద్యోగ సంఘం బలోపేతానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

# సేవామార్గంలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న పెరుమాళ్ళ శ్రీనివాస్..

- ఘనంగా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు..
- మహానుభావుల బాటలో నడుస్తున్న సామాజిక సేవకుడికి అభిమానుల శు భాకాంక్షలు..

సూర్యాపేట మే 17(అక్షరం న్యూస్ ):

సమాజ సేవనే జీవిత లక్ష్యంగా తీసుకుని పేద ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, అవసరంలో ఉన్న వారికి చేయూతనిస్తూ ముందుకు సాగుతున్న అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ పెరుమాళ్ళ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. సేవే మానవత్వానికి నిజమైన రూపం అని నమ్మే ఆయనకు అభిమానులు, వార్డు ప్రజలు, స్నేహితులు, సామాజిక కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టుకుంటూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యక్తి పెరుమాళ్ళ శ్రీనివాస్ అని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే విద్యా సేవలను గుర్తు చేసేలా పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని, మదర్ థెరిస్సా చూపిన మానవతా మార్గంలో అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారని ప్రశంసించారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే విషయంలో ఆయన చూపుతున్న చొరవ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.పదవులు ఉన్నవారు చాలా మంది ఉంటారు... కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకునే వారు కొద్దిమందే” అని పలువురు అభిప్రాయపడ్డారు. అలాంటి అరుదైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు పెరుమాళ్ళ శ్రీనివాస్ అని అన్నారు. సహాయం కోసం ఎవరు వచ్చినా వారి పరిస్థితిని అర్థం చేసుకుని తన వంతు చేయూత అందించడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు.సామాజిక సేవలో ఆయన చూపుతున్న నిబద్ధతను చూసి యువత కూడా సేవా కార్యక్రమాల వైపు ఆకర్షితులవుతున్నారని పలువురు తెలిపారు. కరోనా కాలంలోనూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాల వద్దనూ, అనారోగ్యంతో బాధపడుతున్నవారి వద్దనూ ముందుండి సహాయం చేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. “మనిషిగా పుట్టడం గొప్ప కాదు... మనిషికి ఉపయోగపడే జీవితం గడపడం గొప్ప” అనే అంబేద్కర్ భావజాలాన్ని ఆయన నిజ జీవితంలో ఆచరిస్తున్నారని కొనియాడారు.





పుట్టినరోజు సందర్భంగా అభిమానులు భారీ కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పలువురు యువకులు, మహిళలు, పెద్దలు కలిసి ఆయన సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు. మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

### పేదవాడి కన్నీరు తుడిచే చేయి దేవుడి చేతికంటే గొప్పది”

అనే మాటను నిజం చేస్తూ పెరుమాళ్ళ శ్రీనివాస్ చేస్తున్న సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అభిమానులు అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవలో ముందంజలో ఉండాలని వార్డు ప్రజలు, అభిమానులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# కార్మికుల సొమ్మును ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడం దారుణం

- భవన కార్మికులకు పెన్షన్, సంక్షేమ హక్కుల కోసం మే 25న ఛలో హైదరాబాద్
- టి యు సి ఐ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఆడెపు శంకర్ పిలుపు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 17: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడం కార్మికుల హక్కులను హరించే చర్య అని తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర నాయకులు ఆడెపు శంకర్ తీవ్రంగా విమర్శించారు.

ఆదివారం ఎన్టిపిసి, గోదావరిఖని, పెద్దంపేట ప్రాంతాల్లోని లేబర్ అడ్డాల వద్ద మే 25న నిర్వహించనున్న “ఛలో హైదరాబాద్” కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, దీని వల్ల కార్మికులకు నష్టం జరుగుతోందని ఆరోపించారు.

అరవై సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.9 వేల పెన్షన్ అందించాలని, సహజ మరణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పెళ్లి కానుక, డెలివరీ క్లెయిమ్‌లను ప్రస్తుతం ఉన్న రూ.30 వేల నుంచి రూ.1 లక్షకు పెంచాలని కోరారు. పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షల పథకాన్ని రద్దు చేసి, ఈఎస్ఐ ద్వారా కార్మికులకు ఆరోగ్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆరోగ్య పరీక్షల పేరిట ఒక్కో కార్మికుడి నుంచి రూ.2500 వరకు క్లెయిమ్ చేస్తూ కోట్ల రూపాయల కార్మికుల సొమ్ము వృథా అవుతోందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని కోరారు.నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, లేబర్ అడ్డాల్లో షెల్టర్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మే 25న హైదరాబాద్‌లోని విఎస్టీ వద్ద ఉదయం 10:30 గంటలకు ప్రదర్శన ప్రారంభించి లేబర్ కార్యాలయం వరకు భారీ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కలవల రాజమల్లు, ఉడుత శ్రీనివాస్, కే బాబు, కే రాజేష్, ఎం సతీష్, కే నారాయణాద్రి, జి లక్ష్మణ్, భీమన్న, పెండ్యాల ఓదెలు, కే లింగయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రాణాపాయంగా ఉంది..

- బెనిఫిట్స్ డబ్బులు ఇవ్వండి ఆదుకోండి...
- విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెచ్ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరం న్యూస్)

ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ సంవత్సరం క్రితం పదవి విరమణ పొందిన తనకు ప్రాణాపాయ ఏమైనా క్యాన్సర్ తో పాటు ఇతర అనేక వ్యాధులు వ్యాపించాయని, చేతిలో చిల్లి గవ్వ లేక, ప్రభుత్వం నుంచి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ డబ్బులు రాక చికిత్స చేయించుకునే పరిస్థితి లేకుండా పోయిందని రిటైర్డ్ హెచ్ఎం చెరుకుపల్లి వెంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జడ్పీ జిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ సంవత్సర కాలం క్రితం రిటైర్మెంట్ అయ్యానని, రిటైర్మెంట్ అనంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక రకాల బెనిఫిట్స్ డబ్బులు దాదాపు 60 లక్షలు రావాల్సి ఉందని, నేటికీ కూడా డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగోలేదని, గుండెకు రక్తప్రసరణ సక్రమంగా లేక రెండు స్టంట్ లు వేశారని, ఇవి కాక ఫ్యాంక్రియా , క్యాన్సర్ తోపాటు అనేక వ్యాధులు వ్యాపించినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. తన వద్ద ఉన్న డబ్బుతో చికిత్స కు ఖర్చు చేయడం జరిగిందని, ప్రస్తుతం క్యాన్సర్ కు, ఇతర వ్యాధులకు చికిత్స చేయాలంటే వైద్యులు దాదాపు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపినట్లు వెల్లడించారు. హైదరాబాద్ లోని అనేక ఆసుపత్రులలోను ఖమ్మంలోని పలు ఆసుపత్రులలో చికిత్స కోసం వైద్యులను సంప్రదించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నానని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, డీఈవో ఇతర ఉన్నతాధికారులు స్పందించి తనకు రావాల్సిన బెనిఫిట్స్ డబ్బులను సకాలంలో ఇప్పించి చికిత్సకు కావాల్సిన డబ్బులను అందించి తనకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకున్నారు.ఈ విలేకర్ల సమావేశంలో ఎం ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మాడుపల్లి బాబు, అల్లంకి జయపాల్, ఎం ఈ ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు తెల్లపూట జమాలయ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేళ్లచెరువు బాబు, ప్రధాన కార్యదర్శి కోటపింజర రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెరుకుపల్లి మురళి, కోశాధికారి దూరి జయరాజు, ప్రచార కార్యదర్శి తెల్లూరి యాదగిరి, టి జి పి ఓ ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి, ఎం ఈ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ కోట ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.






## ఊరందరినీ నవ్వించిన గంగిరెద్దుల సత్యం... ఇకలేదు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే18(అక్షరం న్యూస్ )

కొత్తగూడ మండలం లోని ఎండ తీవ్రత తట్టుకోలేక ఓ నిరుపేద గుండె ఆగిపోయింది. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన గంగిరెద్దుల ఆవుల సత్యం (45) వరంగల్ వీ+వీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశాడు.నాలుగు రోజుల క్రితం సత్యం ఒక దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యాడు. అక్కడ ఎండ తీవ్రతకు ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోవడంతో పాటు, చాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ వీ+వీకి తరలించారు. గత మూడు రోజులుగా మృత్యువుతో పోరాడుతూ సత్యం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు.

## ఆర్ జి పి ఎస్ పై ఈనెల 19న మధిర శ్రీరస్తు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం...

- ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నారు..
- రాష్టంలోనే తొలిసారిగా మధిరలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నాను ..
- ఈ కార్యక్రమానికి సర్పంచ్లు ఉప సర్పంచులు కౌన్సిలర్లు హాజరుకావాలి...
- పార్టీ నిర్మాణానికి ప్రత్యేక కృషి..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరం న్యూస్)

మధిర విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగశ్వరరావు , మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత తో కలిసి పాల్గొన్న ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, మధిర మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపులు వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ చావా వేణు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి మరియు సీనియర్ నాయకలు పాల్గొన్నారు.

## ఏలువాక రాజేశ్వరి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన డీసీసీ కార్యదర్శి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 17 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఏలువాక రాజేశ్వరి సంవత్సరిక కార్యక్రమంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్ పాల్గొని ఏలువాక రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు కోటేశ్వర్, జగదీశ్వర్ ని పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంసాని సంతోష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు పోరాట
## కార్యాచరణ ..గ్రామస్థాయి నుంచి సంఘ నిర్మాణం ..

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నీరజ, లతాదేవి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరం న్యూస్)

ఖమ్మం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి దశల వారీగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. వైరాలో జరిగిన మహిళా సమాఖ్య 22వ మహాసభ నిర్ణయాలు, తీర్మానాలను నూతన కమిటీ ఎన్నిక వివరాలను ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. మహాసభకు 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, కార్పోరేషన్కు ప్రాతినిధ్యం వహిస్తూ 500 మంది ప్రతినిధులు హాజరైనట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగిందని సమస్యలకు సంబంధించి 14 తీర్మానాలను ఆమోదించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు పలు హామీలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు మినహా మిగిలిన ఏ హామీని నెరవేర్చలేదని నీరజ, లతాదేవి లు తెలిపారు. తులం బంగారం, మహిళలకు రూ.2,500 ప్రతి నెల ఖాతాల్లో జమ చేయడం, విద్యార్థులకు స్కూటీలు పంపిణీ తదితర పథకాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. కేంద్రం గ్యాస్, పెట్రో ధరలను పెంచడంతో పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారంగా మారిందని పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### నూతన కమిటీ ఎన్నిక :

మహిళా సమాఖ్య 22వ మహాసభలో 72 మందితో జిల్లా కౌన్సిల్ను, 22 మందితో కార్యనిర్వహక వర్గాన్ని ఎన్నుకున్నట్లు నీరజ, లతాదేవి లు తెలిపారు. అధ్యక్షురాలిగా బత్తినేని నీరజ, కార్య నిర్వహక అధ్యక్షురాలిగా సిహెచ్ సీతామహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఏపూరి లతాదేవి, ఉపాధ్యక్షులుగా నల్లమోతు శైలజ, సుశీల, జమ్ముల లక్ష్మి, పుచ్చకాయల శ్రీదేవి, ఓరుగంటి ప్రమీల, కూచిపూడి ఉమ, ఖాజాబీ, నాగటి తిరుపతమ్మ, మచ్చా పద్మ, కొమ్మినేని సుజాత, కోరం కాటమ్మ లు ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండి శ్రీజ లోకేష్, కార్యదర్శులుగా మందడపు రాణి, కర్నాటి నళిని, అనంతుల శారద, గునగంటి సరోజిని, మెల్లచెరువు లలిత, పావులూరి శ్రీలత, యంగల కృష్ణవేణి, ఎస్కె బేగం లు ఎన్నిక కాగా కోశాధికారిగా రంజాన్బీ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు పోటు కళావతి, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, దండి శ్రీజ లోకేష్, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ...రైతుల నిరసన..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం పూసలపాడు గ్రామంలో రైతుల పంట పొలాల్లో నూతనంగా ప్రారంభం చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానిక రైతుల నిరసన చేపట్టారు .ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ స్నానాల లక్ష్మీపురం గ్రామం నుండి పూసలపాడు గ్రామం వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న బీటి రహదారిని నిలుపుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు సొంతంగా నిర్మాణం చేసుకున్న రోడ్డును 50 అడుగులు వెడల్పు రహదారిగా మార్చటాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. రహదారి ప్రాంతంలో నిరుపేద రైతులే ఎక్కువగా ఉన్నారని 50 అడుగుల రహదారి వలన పేదల భూములు సర్వస్వం కోల్పోయే ప్రమాదం ఉందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి...

- గిరిజన సంక్షేమం డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి
- అర్హత, ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు మే 21 లోగా దరఖాస్తులు సమర్పించాలి...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17( అక్షరం న్యూస్)

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో 2 నుండి 4 నెలల పాటు వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు, ఇట్టి అవకాశాన్ని ఖమ్మం జిల్లా పరిధిలో గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలనీ గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

టైలరింగ్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, బ్యూటీ తెరపిస్ట్, సిఆర్ఎం డొమెస్టిక్ నాన్ వాయిస్, బ్రైడల్ ఫ్యాషన్ అండ్ మేకప్ ఆర్టిస్ట్ కోర్సులను భద్రాచలంలోనీ గిరిజన భవన్ ప్రక్కన ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ అందించనున్నట్లు, టైలరింగ్ కోర్సు కు 9వ తరగతి ఆపైన అర్హత, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కొరకు ఇంటర్మీడియట్, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.

అలాగే గెస్ట్ సర్వీస్ అసోసియేట్, గోట్/షీప్ ఫార్మర్, వేర్హౌస్ అసోసియేట్, మైక్రో ఇరిగేషన్ టెక్నీషియన్ కోర్సులను ఇల్లందు సుదిమల్ల యూత్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ అందించ నున్నట్లు, గోట్/షీప్ ఫార్మర్ కొరకు 8వ తరగతి ఆపైన అర్హత, మిగతా కోర్సులకు ఎస్సెసి అర్హత ఉండాలని తెలిపారు.

శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫామ్, స్టడీ మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందించబడు తుందని, అర్హత గల 18 నుండి 35 సంవత్సరాలు గల గిరిజన యువతీ, యువకులు ఆధార్, కులం, పాస్ ఫోటో, స్టడీ పత్రాలతో కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ కార్యాలయం (ఎస్ 30)లో మే 21 లోగా తమ దరఖాస్తును సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి ఆ ప్రకటనలో తెలిపారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు...

- డిఆర్డిఓ శ్రీరామ్
- జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ నమోదు చేసుకున్న వారికి అవకాశం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 (అక్షరం న్యూస్)

జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పించే అవకాశం ఉన్నందున, జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు జాబ్ కార్డు కలిగి ఈ కేవైసీ ప్రక్రియ నమోదు చేసుకున్న వారికి పనులు కల్పిస్తున్నట్లు ఇట్టి అవకాశాన్ని రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం 63 వేల మంది కూలీలు పనులకు హాజరవుతున్నారని, మే 16న పెండింగ్ లో ఉన్న కూలీల వేతనాలు 16.76 కోట్లు విడుదల అయినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉద్యానవన పంటల సాగు క్రింద మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, వెదురు, జీడిమామిడి, మునగ, కొబ్బరి, శీతాకాలం వంటి తోటల పెంపకానికి ప్రోత్సహించి రైతులకు శాశ్వత ఆదాయ వనరులను కల్పించడం జరుగుతుందని, 5 ఎకరాల లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు అర్హులనీ, జాబ్ కార్డు కలిగిన ప్రతి రైతు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మండల కార్యాలయంలోని ప్రోగ్రాం అధికారి, అదనపు ప్రోగ్రామ్ అధికారిని సంప్రదించాలని డిఆర్డిఓ కే.శ్రీ రామ్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గూడూరు రేంజ్ పరిధిలోని ముసలమ్మ గుడి దారుణం



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ,/ మే 18

(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా గూడూరు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవస్థాన పరిసర అడవుల్లో వేటగాళ్ల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అడవి జంతువుల వేట కోసం కొందరు కిరాతకులు అమర్చిన విద్యుత్ ఉచ్చు (లైవ్ కరెంట్ వైర్లు) ఒక పాడి జంతువు ప్రాణాలను బలితీసుకుంది. స్థానిక రైతు బిజ్జ వెంకన్నకు చెందిన బర్రె (గేదె) మేతకై అడవిలోకి వెళ్లి, ఈ విద్యుత్ ఉచ్చులో చిక్కుకుని అక్కడికక్కడే మృతి చెందింది. తమ అమర్చిన కరెంట్ తీగలకు బర్రె బలికావడంతో, ఎక్కడ విషయం బయటపడుతుందోనని భయపడిన వేటగాళ్లు దారుణానికి ఒడిగట్టారు. చనిపోయిన బర్రె కళేబరాన్ని గుట్టుచప్పుడు కాకుండా సమీపంలోని పొదల్లో దాచిపెట్టి అక్కడి నుంచి పరారయ్యారు.

### తునికాకు కూలీల అప్రమత్తత.. తృటిలో తప్పిన ముప్పు!

ప్రస్తుతం తునికాకు సేకరణ సీజన్ కావడంతో, స్థానిక కూలీలు ప్రతిరోజూ తెల్లవారుజామునే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని అడవి బాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఆకు సేకరణ కోసం అడవిలోకి వెళ్లిన కూలీలకు పొదల్లో దాచి ఉంచిన బర్రె కళేబరం కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. కాస్త ముందుకు వెళ్లి పరిశీలించగా, అక్కడ వేటగాళ్లు అమర్చిన లైవ్ కరెంట్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ కనిపించాయి.

### గూడూరు రేంజ్ అధికారుల నిఘా కరవు

?గూడూరు రేంజ్ పరిధిలోని అడవుల్లో వన్యప్రాణుల వేట యథేచ్ఛగా సాగుతున్నా అటవీ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడవుల్లో కరెంట్ తీగలు అమర్చుతుంటే సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గూడూరు రేంజ్ ఉన్నతాధికారులు స్పందించి, అడవుల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని, విద్యుత్ ఉచ్చులు వేసి మూగజీవాల మృతికి, కూలీల ప్రాణసంకటానికి కారణమవుతున్న వేటగాళ్లను కఠినంగా శిక్షించాలని బాధితుడు వెంకన్నతో పాటు స్థానిక ప్రజలు, కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

## మట్టె రవీందర్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 17/ అక్షరం న్యూస్ –:
మందమర్రి పట్టణానికి చెందిన మట్టె రవీందర్ రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డుకు ఎంపికైనారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా 'రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ లిటరెసీ ఎక్స్ లెన్స్ అవార్డు–2026కు రవీందర్ ను ఎంపిక చేశారు. కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డుతో పాటు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దుగ్గెలి నాగేంద్ర ముఖ్య అతిథిగా, కేవీఎస్ విద్యా సంస్థల అధినేత కేవీఎస్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరవగా నైస్ యూత్ ఫర్ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఏపీ, తెలంగాణా రెండు రాష్ట్రాల నుండి రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డులకు 70 మంది దరఖాస్తు చేసుకోగా 13 మంది సెలెక్ట్ అయ్యారని నిర్వాహకులు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో తెలుగు భాష సేవకులు జేఎస్ఆర్కే శర్మ, మురారీ శంకరప్ప, రాయపాటి నాగలక్ష్మి, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ రాహుల్, డాక్టర్ రమేష్, హరిక్రిష్ణ, అవార్డు గ్రహీతలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.
సాధారణ కార్యకర్త స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన ఆమెకు ఈ పదవి రావడం విశేషం. ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ ఆ పార్టీ కోసం నమ్మకంగా సమర్థవంతంగా పనిచేయడం ఆమె ప్రత్యేకత.సంధ్యారాణి 2006 నుంచి 2008 వరకు ఎంపీటీసీ గా, 2008 నుంచి 2014 వరకు రామగుండం ఎంపీపీగా సేవలందించారు. అనంతరం 2014 నుంచి 2019 వరకు, అలాగే 2019 నుంచి 2023 వరకు వరుసగా రెండు సార్లు జెడ్ పి టిసి గా ప్రజాసేవలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై పనిచేసిన నాయకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన సంధ్యారాణి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ బీసీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని పలువురు నాయకులు కొనియాడుతున్నారు. ఆమె నియామకం బీసీ మహిళలకు మరింత ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.పార్టీ పట్ల నిబద్ధత, కష్టపడే తత్వం, ప్రజల పట్ల మమకారం, సేవా దృక్పథమే ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చాయని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ బీసీ వర్గాల అభ్యున్నతికి పనిచేస్తానని కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేస్తున్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

# జీఓ విడుదలపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 17 (అక్షరం న్యూస్):
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసిన సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం సమీపంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పౌర సరఫరాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కే. కేశవరావు, అద్దంకి దయాకర్ తదితర కమిటీ సభ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి జీఓ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, కే. కేశవరావు, అద్దంకి దయాకర్, ఎస్.ఎస్. రాముల నాయక్ తదితర కమిటీ సభ్యుల నాయకత్వంలో నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి, ఉద్యమకారుల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ఉద్యమకారుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ చిత్రపటానికి కూడా పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, వనజారాణి, జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు సుధాకర్, కమాన్‌పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, రామగిరి మండల అధ్యక్షురాలు నూనె మల్లేశ్వరి, సీహెచ్ ప్రతాపరెడ్డి, కొండ సమ్మయ్య, ప్రసాద్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి మూలం వంట నూనెలు ?

- వంట నూనెలు తగ్గించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు
- ఆరోగ్యంతో పాటు విదేశీ సుంకం తగ్గింపు.



జ్యోతినగర్ ఎన్టీపీసీ మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్.
విదేశీ వంట నూనెల సుంకం తగ్గించుటకు వంట నూనెలు తగ్గించాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారని మనం విదేశాల నుండి దిగుమతి చేసుకున్న వంట నూనెలు వాడకుండా మన దేశీయ వంట నూనెలు వాడాలని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జక్కం మారుతి కోరారు. దేశవ్యాప్తంగా ప్రజలు గానుగ నూనె వాడాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
70 ,80 సంవత్సరాలు వెనక్కి వెళితే గాండ్ల కుల వృత్తిదారులు ఎద్దు గానుగల చే నువ్వులు, వేరుశనగ, కొబ్బరి ,కుసుమ, ఆవాలు, పొద్దుతిరుగుడు నూనె విత్తనాలతో సహజసిద్ధంగా తీయబడిన నూనెలు ఎంతో ఆరోగ్యకరంగా ఉండేది. ఔషధాలలో వినియోగించేవారు. అప్పుడు గుండె జబ్బులు కీళ్లనొప్పులు, అజీర్ణాలు ఇతర వ్యాధులకు గురి కాలేదు.
మారుతున్న కాలక్రమంలో యంత్రాల ప్రవేశంతో సహజసిద్ధమైన ఎద్దు గానుగ ల నూనెలు కరువై భారీ మర మిల్లుల లో తయారైన రిఫైన్డ్, డబుల్ రిఫైన్డ్ అని వివిధ రసాయనాలతో తయారైన నూనెలు వాడడం వలన తీవ్రమైన అనేక రోగాలకు బాధితులవు తున్నాము.
మన దేశ జనాభాకు సరిపడా దేశీయ నూనె విత్తనాలు, నువ్వులు, వేరుశనగ, ఆవాలు, కొబ్బరి,పొద్దు తిరుగుడు కుసుమ ల పంటల సాగు విస్తీర్ణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపు లోపంతో పెంచ లేనందున పంటల దిగుబడి తగ్గి వంట నూనెల కొరత ఏర్పడింది.
ఈ క్రమంలో భారత ప్రభుత్వం విదేశాల నుండి వంటనూనెలను దిగుమతి చేసుకోవలసిన రావడం వలన విదేశీ మారకద్రవ్యం తగ్గించు కొనుటకు, ఇక్కడ మొలకెత్తని ఆయిల్ ఫామ్ మొక్కలను ప్రభుత్వం చె ఒప్పందాలు కుదుర్చు కున్న గుత్తేదారులచే, సాగు చేయు రైతులకు రాయితీల తొ మొక్కలను పంపిణీ చేయుచున్నారు.నాలుగు సంవత్సరాల పాటు ఎకరానికి నాలుగువేల రూపాయలు ప్రభుత్వం వారే ఆర్థిక సహాయం చేయడం , వివిధ మాధ్యమాల ద్వారా ప్రోత్సహించడం వలన దేశీయ నూనె విత్తనాలు పండించే రైతులు, పామ్ ఆయిల్ పంటల సాగుకు ముందుకు వస్తున్న విధానంలో
దేశీయ నూనె విత్తనాల పంటల సాగు విస్తీర్ణం భారీగా తగ్గి పోయి నూనె విత్తనాల కొరత ఏర్పడింది .
చిన్నపాటి నూనె తీయు మర మిల్లుల తో ,ఎద్దు గానుగలచె ,నూనె తీయు గాండ్ల కులవృత్తి దారులు, జీవనోపాధికి నూనె తీయు వృత్తి చేపట్టిన ఇతర సామాజిక వర్గానికీ చెందినవారు, అంతె కాకుండా నువ్వులు, వేరుశనగ, కొబ్బరి తొ చెక్కిలు ,లడ్డూలు ఇతర తిను బండారాలు చేస్తు జీవనాధారం పొందుతున్న వేలాది చిన్నపాటి కుటీర పరిశ్రమ దారుల జీవనోపాధి కోల్పోయి వీధిన పడ నున్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు చేయు రైతులకు రాయితీలు ఇస్తున్న విధంగానే నువ్వులు, వేరుశనగ, ఆవాలు ,పొద్దుతిరుగుడు ,కుసుమ కొబ్బరి పంటలు సాగు చేయు రైతులకు రాయితీలు ఇచ్చి పంటల విస్తీర్ణం పెంచు టవలన విదేశాల నుండి వంట నూనెలు దిగుమతి , జక్కం మరియు విదేశీ మారక ద్రవ్యం తగ్గుతుందని, జక్కం మారుతి వివరించారు.
రాష్ట్ర,వ్యవసాయ శాఖ పరిశోధకులు , ఉద్యానవన శాఖ అభివృద్ధి అధికారులు, రైతు సంఘాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ మారక ద్రవ్యం తగ్గింపు పిలుపుమేరకు ముందుకు రావాలని జక్కం మారుతి కోరారు.

## వీర్లపల్లిలో రా వాటర్ పైప్‌లైన్ లీకేజీ సమస్యకు పరిష్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నగరపాలక సంస్థ 21వ డివిజన్ పరిధిలోని వీర్లపల్లి ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా సింగరేణి రా వాటర్ పైప్‌లైన్ లీకేజీ కారణంగా గ్రామానికి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను డివిజన్ ఇంచార్జ్ కోక్కిరాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ సింగరేణి అధికారులతో మాట్లాడి, వీర్లపల్లి ప్రాంత ప్రజలకు తక్షణమే పూర్తి స్థాయిలో నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన అధికారులు రెండు కిలోమీటర్ల మేర దెబ్బతిన్న పైప్‌లైన్‌ను గుర్తించి మరమ్మత్తు పనులు చేపట్టారు. లీకేజీలను పూర్తిగా సరిచేసి నీటి సరఫరా పునరుద్ధరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్, జూపెల్లి వేణుగోపాల్, పిట్టల కిరణ్, పిట్టల రమేష్, కలవేన రాంబాబు, కొత్తపెల్లి రాజు, పెనుగొండ నాగరాజు, సొల్లు కుమార్, రామ్ లక్ష్మణ్, పెనుగొండ భాస్కర్, కలవేని అశోక్ తదితరులు పాల్గొన్నార్సు

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజ్‌పై వెంటనే స్పందించిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 17 (అక్షరం):
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ఉన్న మిషన్ భగీరథ మెయిన్ టీ పైప్‌లైన్ లీకేజ్ అవుతున్న విషయం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి గారి దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు.ఈ సమస్యపై మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌ను పిలిపించి, లీకేజ్ ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించడం తమ బాధ్యత అని ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పేర్కొన్నారు.

## మెడికల్ షాపుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్
- జిల్లా అధ్యక్షులు మాడూరి వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 17/ అక్షరం న్యూస్ –:
తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత కెమిస్టులు, డ్రగ్గిస్టుల పిలుపుమేరకు ఆదివారం రోజున గోదావరిఖని లో బందు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగిందని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాడూరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారానికై ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బందును నిర్వహిస్తున్నామని, దీనికి పెద్ద పల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులు బంధు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలు, నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నారనీ, డాక్టర్ చీటీ లేకుండా కూడా మందులు ఇస్తున్నారని, భారీ డిస్కౌంట్ల పేరిట కార్పొరేట్ కంపెనీలు, ఆన్‌లైన్ యాప్‌లు 30–70% డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయనీ, కల్తీ ఔషధాలు నకిలీ, నాసిరకం మందులను నియంత్రించాలని, డాక్టర్ చీటీ దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్‌లో ఒకే చీటీని పదేపదే వాడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు మెడికల్ షాప్ లో యజమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 17 : అక్షరం న్యూస్ – : ఆదివారం రోజు తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ షాదుల్లా వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి , మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## ఆర్థిక సాయం అందజేసిన 8వ వార్డ్ కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ యాదవ్.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 17 : అక్షరం న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో మరణించిన పొనగాని అండాలు గౌడ్ కుటుంబానికి పొనగాని సోనీ రాజు గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఇందులో కొన్యాల నరసింహా రెడ్డి, పబ్బాల రాజు, ముక్కెర్ల ఐలయ్య యాదవ్, గ్యాధపాక బాలనరసింహా, బొజ్జ నరేష్, పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గాయపడ్డ బింగి చెంద్రయ్య ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 17 : అక్షరం న్యూస్ – : ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడి, హైదరాబాద్ నాగోల్‌లోని పవన్ సాయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గుండ్లగూడెం గ్రామా బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బింగి నరేష్ తండ్రి బింగి చంద్రయ్య ని ఆదివారం రోజు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం ఆయనకు అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.



# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి.
- మండలాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సన్మానించాలి.
- ప్రతి హైస్కూల్ పరిధిలో టాపర్ విద్యార్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి..
- పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా పేరేంట్స్ అప్రమత్తంగా ఉండాలి..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 17/ అక్షరం న్యూస్ –: ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విద్యా వారోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు... అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ విప్ విజయరమణరావు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సన్మానిస్తూ, వారికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకున్న 98 మందికి పైగా విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ ఫలితాల సాధనలో కృషి చేసిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీకరణ పనులు, టాయిలెట్లు, అదనపు తరగతి గదులు, తాగునీటి సదుపాయాలు, చిన్నపాటి మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుతం అనేక ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రంగా సందర్శించిన తెనుగువాడ పాఠశాల అప్పట్లో శిథిలావస్థలో ఉండేదని, అనంతరం దానిని పూర్తిగా ఆధునీకరణ చేసి ప్రజా ప్రభుత్వంలో అద్భుతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో పదవ తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన 98 మంది విద్యార్థులు ఉన్నారని, మిగిలిన ఐదు గ్రామీణ మండలాల్లో 138 మందికి పైగా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరందరికీ రాబోయే రోజుల్లో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మరింత గుర్తింపు లభించడంతో పాటు ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు చేసిన కృషి సమాజానికి తెలియజేసే అవకాశం ఉంటుందని అన్నారు. వచ్చే ఏడాది సన్మానించే విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మంచి ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని కలెక్టర్ సహా ఉన్నతాధికారులను ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతి హైస్కూల్ పరిధిలో మెరుగైన మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇంటర్ చదివే దశలో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు గురయ్యే అవకాశమున్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



- చేనేత సంఘాల ఋణ మాఫీలకు కృషి.
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
- ఘనంగా పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం.

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 17/ అక్షరం న్యూస్ –:
పూర్వం గ్రామాల్లో తెల్లవారుజామునే లేచి మగ్గాలు నేస్తూ సమాజానికి వస్త్రాలు అందించిన ఘన చరిత్ర పద్మశాలీలదని, కులవృత్తినే నమ్ముకున్న ఏ కుటుంబం కూడా ఎన్నడూ దివాలా తీయలేదని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కొనియాడారు. కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్ లో ఆదివారం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అటు రైతన్నకు, ఇటు నేతన్నకు సమానంగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పద్మశాలీల కులవృత్తిని బతికించుకోవాలనే సంకల్పంతో ఇప్పటికే ప్రభుత్వం ద్వారా సుమారు రూ. 30 కోట్ల వ్యక్తిగత రుణాలను మాఫీ చేసినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హైండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పద్మశాలీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల దృష్టికి తీసుకెళ్లి వంద శాతం న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే సుల్తానాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నిర్మించామని గుర్తుచేశారు. స్థానిక సంఘం నాయకులు కోరిన విధంగా రాబోయే రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి ఏటా రూ.20 లక్షల నుండి రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించి, నియోజకవర్గంలో ఎక్కడెక్కడైతే కమ్యూనిటీ హాళ్లు, పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్ వాల్ పూర్తి చేస్తామని వేదిక ద్వారా హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమి కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో స్థలాలు దొరక్కపోవడం వల్లే కోర్టు భవనం, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయం, రూ.5 కోట్ల మహిళా సమాఖ్య భవనాలను రాఘవాపూర్, పెద్దాపూర్ వంటి శివారు ప్రాంతాలకు తరలించాల్సి వచ్చిందన్నారు. పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించే విషయమై సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వేముల రామమూర్తితో కలిసి సమన్వయం చేసుకుంటూ, ఎక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నా దాన్ని పరిశీలించి ఖచ్చితంగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు, జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్,ఓదెల దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, జూలపల్లి మాజీ జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు యాదగిరి, నాయకులు కొలిపాక సత్తయ్య, స్వతంత్ర కుమార్, పలు మండలాల అధ్యక్షులు, మహిళలు, పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల విద్యార్థుల ప్రతిభకు గంగిశెట్టి ట్రస్ట్ ప్రోత్సాహం






హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 17 / అక్షరం న్యూస్ –:
విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రతిభా పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఎంపికైన పదో తరగతి మండల టాపర్లకు హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో పురస్కారాలు అందజేశారు. ప్రతి మండలం నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 44 మంది విద్యార్థులను సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిజిల్లా విద్యాధికారి ఎల్‌వి గిరిరాజు గౌడ్, వరంగల్ పశ్చిమ హాజరై విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా అందించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, సమాజాభివృద్ధికి విద్యే బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించిన ఈ విద్యా విజయోత్సవ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. అనంతరం పురస్కార గ్రహీతలకు భోజన వసతి కల్పించారు.కార్యక్రమంలో వివిధ మండలాల మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గడిచిన ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను

# సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలి.

- సింగరేణి సంస్థకు జెన్కో నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వెంటనే వసూలు చేయాలి...
- సంస్థకు నూతన ప్రాజెక్టులను తీసుకొచ్చి సంస్థ మనుగడను కాపాడాలి.
- సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి మిరియాల రంగయ్య డిమాండ్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/ మే 17/ అక్షరం న్యూస్
సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఇటీవల డైరెక్టర్ (పా)తో జరిగిన చర్చల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య పాల్గొన్నారు.ఆదివారం ఉదయం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని చర్చల వివరాలను నాయకులకు వెల్లడించారు,అదేవిధంగా సింగరేణి గనుల్లో ఉత్పత్తి టార్గెట్ కోసం కార్మికుల పై ఒత్తిడికి జీవో ల జారీనీ మానుకోవాలి, కనీస సౌకర్యాలు, కొత్త యంత్రాలు లేకుండా ఉత్పత్తి పై ఒత్తిడి కి మల్టీ డిసిప్లినరీ కమిటీలు సరైన పద్దతికదుఅని అన్నారు, గడిచిన ఆర్థిక సంవత్సరం లాభాల వాటా ప్రకటించకుండా యాజమాన్యం మభ్య పెడుతుందని మండిపడ్డారు,అదేవిధంగా మెడికల్ బోర్డ్ పై చర్చల్లో యాజమాన్యం ఒప్పుకున్న విధంగా, పాత పద్దతి లో మెడికల్ బోర్డ్ ఏర్పాటు చెయ్యాలని కోరారు,మరియు పాత గనులు మూతబడుతున్నాయని, ఓబీ లను సింగరేణి టేక్ ఓవర్ చేసుకొని సంస్థ మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో సింగరేణి ప్రాజెక్ట్ ల పై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని యాజమాన్యాన్ని కోరారు,మరియు అధికార పార్టీ అనుబంధ ఐ ఎన్ టి యు సి తప్పుడు ప్రచారాలతో కార్మికులను మభ్యబెడుతున్నారని, అదేవిధంగా కేంద్రం నూతన లేబర్ కోడ్ లను సింగరేణి లో వ్యతిరేకిస్తున్నాం ముక్తకంఠంతో తెలిపారు,మరియు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీ డిపార్ట్మెంట్ మీటింగ్ లో పనిగంటలు పెంపు చేసి కార్మికుల మీద పని భారం మోపడం కాదు ముందు మన్ పవర్ పెంచి పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలను సమకూర్చాలని అన్నారు,మరియు ఐ ఎన్ టీ యు సి నాయకులు కాంగ్రెస్ మంత్రుల వద్ద ఫోటోలకు పోజులు ఇస్తూ ఉత్తిమాటలు చెప్తూ మభ్యపెట్టుడు కాదు అధికార పార్టీగా ఉన్నమేరు సింగరేణి కి జెన్కో ల నుండి రావాల్సిన 53 వేల కోట్లు బకాయిలు వసూలు చేయాలని సవాల్ విసిరారు,కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొస్తూ సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తుందని కావున కార్మికులు గమనించాలని కోరారు,ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్,కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, పిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, కమల్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మల్లికార్జున స్వామికి భక్తుల కానుకలు

- తొలి హుండీ ఆదాయం రూ.33,208.



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 17 / అక్షరం న్యూస్ –:
హన్మకొండ జిల్లాభీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో హుండీ లెక్కింపు కార్యక్రమం భక్తుల సమక్షంలో ఆదివారం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ.33,208 నగదు ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అదనంగా మలేషియా దేశానికి చెందిన 20 రింగిట్ విలువైన ఒక నాణెం కూడా హుండీలో లభించింది.ఇటీవల ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా నిర్వహించగా ఆ ఉత్సవాల అనంతరం నిర్వహించిన తొలి హుండీ లెక్కింపుగా ఇది ప్రత్యేకత సంతరించుకుంది.గత 15 రోజులుగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు అపార భక్తి విశ్వాసాలతో సమర్పించిన కానుకలు దేవస్థానానికి అందాయని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యాదవ కులస్తులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో అన్ని కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో

# విద్యాభివృద్ధిపై ప్రత్యేక అవగాహన సమావేశం

- -సర్క్యూట్ బస్సు ఏర్పాటు చేయాలని అధికారులను కోరిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 17 (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 7 రోజుల ఎడ్యుకేషన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమానికి సంబంధించిన సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, గుండారం -- కమాన్‌పూర్ (34012) ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తో పాటు కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు పాల్గొన్నారు.అలాగే కమాన్‌పూర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కమాన్‌పూర్ మరియు రామగిరి మండలాలకు చెందిన విద్యార్థులు జూనియర్ కళాశాలలో చదువుకునేందుకు సౌకర్యవంతంగా సర్క్యూట్ బస్సు ఏర్పాటు చేయాలని కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అధికారులను కోరారు.సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల హాజరు మెరుగుదల, పరిశుభ్రత, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా వివరించారు. గ్రామీణ స్థాయిలో విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలందరూ సమిష్టిగా సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న అతిథులకు భోజనాలు ఏర్పాటు చేయగా, కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ని అధికారులు ఘనంగా సన్మానించారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థికి సన్మానం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 17: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొన్న రఘునాథపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి జస్వంత్ను కలెక్టరేట్ లో ఆదివారం జరిగిన విద్యా వారోత్సవాల వేడుకలలో అధికారులు ఘనంగా సన్మానించారు. వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన నైపుణ్యానికి గుర్తింపుగా అధికారులతో సన్మానించబడిన జస్వంత్కు ఉపాధ్యాయులతో పాటు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఉపేందర్, ఉపాధ్యాయులు రవీందర్. బాల్నే నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ సాధించిన టిబిఆర్ఎస్

- విద్యార్థులకు ఘన, సన్మానం




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 వైరా (అక్షరం న్యూస్)
వైరా టీఎస్ ఆర్ఎస్ లో పదవ తరగతి మరియు ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర మెరిట్ సాధించిన విద్యార్థులకు శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. మండల టాపర్లుగా నిలిచిన ఈ పాఠశాల కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ రమా ఆధ్వర్యంలో విద్యార్థులను పేరెంట్స్ ను శాలువాతో జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు, సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఫలితాలు సాధించిన వారిని పరీక్షలకు సమాయత్తం చేసిన ప్రిన్సిపల్ రమా, ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారి అభినందించారు. మంచి లక్ష్యయించుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు. పదవ తరగతిలో ఏం సాత్విక 565 ,కే అలేఖ్య 563, సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఎస్ సంజన 988/1000, ఎస్.కె కరిష్మా 98 బై 1000, ఎన్ మనస్విని 981 బై 1000, సీనియర్ బైపిసి ఎం ప్రవంతి 992, సాత్విక 991. మార్కులు సాధించారు, విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

## బండి రాము రాష్ట్ర యువజన

# అధ్యక్షుడు గా నియామకం

- బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం పెద్దపల్లి జిల్లా గోదావరి ఖని పట్టణం లోని సితార కాన్ఫరెన్స్ హాలులో పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షుడు హాజరు అయి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమ్మాయిలపై హత్యాచారాలు పెరిగి పోతున్నాయన్నారు. మహానాడు ఆఫ్ ఇండియా ఉద్యమాలు చేస్తుందని అన్నారు గోదావరిఖనికి చెందిన బండి రాము మాల మహానాడు సీనియర్ నాయకులు విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసిన ఘనత చూసి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా నియమించామని చెప్పారు.రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నియామకమైన బండి రాము మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి గారికి సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్ కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి లక్ష్మీ నరసయ్య కి కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో మాలలు ఐక్యత చేసి యువతను ప్రశ్నించే పంతులుగా తయారు చేస్తానని చెప్పారు పెద్దపెల్లి జిల్లాలో త్వరలో పెద్ద సమావేశం ఏర్పాటు చేసి పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా యువతకు జరుగుతున్న అన్యాయాలపై కొట్లాడుత నన్నారు ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి లక్ష్మి నరసయ్య జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు ఆరే దేవకర్ణ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గంట భవిత రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల శ్రీనివాస్ రాష్ట్ర సలహాదారులు జక్కుల నారాయణ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు గాధాం శ్రీనివాస్ సొగలా రవి దాసరి శేఖర్ జిల్లా మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లి త్రివేణి జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ కోల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17 వైరా (అక్షరం న్యూస్)

హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ముఖ్యమంత్రి నాయకత్వం అభినందనీయమని కొనియాడారు. అదేవిధంగా అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి, పట్టణ మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కొప్పురావూరి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో ఖమ్మం జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి కొనసాగుతుందని తెలిపారు.

## .పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

•లంబాడి హక్కుల పోరాట సమితి

•ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 17తల్లాడ (అక్షరం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, గోర్ బంజారా జాతీయ రత్న అవార్డు గ్రహీత దశరథ నాయక్ ఖండించారు. తల్లాడ మండల పరిధిలోని రంగం బంజర గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ..పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ పిఎన్జి ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎన్నికల ముందు వాటి ధరలు పెంచనని నరేంద్ర మోడీ స్వయంగా ఎన్నికల సభలలో చెప్పారు. ఎన్నికల ఫలితాల తడి ఆరకముందే పెట్రోల్,డీజిల్ ధరలను 3 రూపాయలు పెంచారు. గ్యాస్ పై బాదుడు బాదారు. దీని వలన బారమే కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. అలానే రానున్న కాలంలో తీవ్ర సంక్షోభం రానున్నదని హెచ్చరికలు వస్తున్నాయి. నిరుద్యోగం పెరుగుతుంది. ఉపాధి మీద దెబ్బ తగులుతు న్నది. సామాన్యులు, మధ్య తరగతి ఇప్పటికే రాబడి, పెరిగే ఖర్చుల మధ్య నలిగిపోతున్నారు. రానున్న కాలంలో మరింత గడ్డు కాలం ను ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మోడీ పైకి తియ్యటి మాటలు చెపుతూ.. కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ప్రజల నడ్డి విరగ్గొట్టుతున్నాడు. ఇచ్చే మాటకు, చేసే చేతకు పొంతన లేదు. ధర్మం, దేశం కోసం అంటూ , మరోవైపు ప్రజల మధ్య విభజన తీసుక వస్తున్నాడు.మాట తప్పి పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధర పెంపు ను ప్రజలందరూ ఖండించాలని వారన్నారు.

## నూతన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ఓదెల సర్పంచ్ సతీష్



ఓదెల/పెద్దపల్లి మే 17(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామ సర్పంచి కనకిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో పాలకవర్గం అంతా కలిసి నూతన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు పెళ్ళిరోజు పుట్టిన రోజు లకు చెట్లు నాటుదాం గ్రామాన్ని హరితహారంగా చేద్దాం అని వెంటనే శ్రీకారం చుట్టారు ఆదివారం వార్డ్ సభ్యులు చింతం విజయ స్వామి ల పెళ్లి రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో చెట్లు నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ కనిగిరి సతీష్ మాట్లాడుతూ చెట్టు నాటడం వల్ల గ్రామం మొత్తం ఒక హరితహారం గా మారి చల్లటి నీడనిస్తూ గ్రామాన్ని సస్యశ్యామలం చేయాలని మంచి ఆలోచనతో ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని గ్రామంలో చెట్లు వేపుగా ఉండటం వల్ల మంచి వాతావరణాన్ని కల్పిస్తాయని చెట్లను మనం కాపాడితే ఆ తర్వాత ఆ చెట్టు మనలను కాపాడతాయని అన్నారు అదేవిధంగా ఇటీవల మా పెళ్ళిరోజు జరుపుకున్న సందర్భంగా కూడా చెట్లు నాటడం జరిగిందని అదేవిధంగా వార్డ్ సభ్యులు దూలంసదానందం స్వరూప దంపతులు కూడా చెట్లు నాటడం జరిగిందని అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించినందుకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఇక నుండి పాలకవర్గ సభ్యులు పెళ్లి రోజు పుట్టినరోజున లాంటి శుభకార్యాలకు గ్రామంలో చెట్లు నాటడానికి సమిష్టి నిర్ణయం తీసుకొని ప్రతి సభ్యులు కూడా గ్రామ అభివృద్ధికి పచ్చదనానికి కృషి చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ కీర్తి దంపతులు వార్డ్ సభ్యులు చింతం విజయ కుమారస్వామి,దూలం సదానందం స్వరూప, బుద్ధ తిరుమల రవి ,అప్పని తిరుపతి,చింతం తిరుపతి, రాపెల్లి రాజయ్య,రాచర్ల అశోక్, కొంద్ర లక్ష్మణ్,తోట ఉమామహేశ్వరి మరియు గోపతి ప్రవీణ్, పెండం ఓదెలు,సిరిగిరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు వరుస షాకులు !!.





•నిత్యావసరాల ధరలతో సామాన్యుడికి చుక్కలు

•వంటింట్లో పెరుగుతున్న ఖర్చుల భారము

•పాల ధరల పెంపుతో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి

•గ్యాస్ సిలిండర్ ధరలపై ఆందోళన

•వ్యక్తిగత పరిశుభ్రత వస్తువుల ధరల పెరుగుదల




ద్రవ్యోల్బణ ప్రభావం మరియు ప్రజల ఆవేదన

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గమనిస్తే “కాదేదీ ధరల పెరుగుదలకు అనర్హం” అన్నట్లుగా ఉంది. గ్యాస్ సిలిండర్ నుండి నిత్యం వాడే పాల వరకు ప్రతి వస్తువు ధర పెరిగి సామాన్యుడి వంటింట్లో మంటలు రేపుతోంది. మధ్యతరగతి, పేద ప్రజలు తమ నెలవారీ బడ్జెట్‌ను సరిదిద్దుకోలేక సతమతమవుతున్నారు. ఒకప్పుడు పండగ వస్తేనే ధరలు పెరుగుతాయని భయపడే పరిస్థితి ఉండేది, కానీ ఇప్పుడు రోజుకో కొత్త ధర వినియోగదారులకు షాక్ ఇస్తోంది

### వంటింట్లో ఆయిల్ మంటలు..

వంట గదిలో అత్యంత కీలకమైన వంట నూనె ధరలు ఇప్పుడు అదుపు తప్పాయి. గతంలో లీటర్ ధర సుమారు రూ. 150 ఉండేది, అది ఇప్పుడు ఏకంగా రూ.170 నుండి రూ. 200 వరకు చేరుకుంది. అయితే మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌లో కేవలం నూనె కోసమే అదనంగా రూ. 500 నుండి రూ. 800 వరకు కేటాయించాల్సి వస్తోంది. నూనె ధరల పెరుగుదల ప్రభావం బయట దొరికే టిఫిన్స్, భోజనాల ధరల మీద కూడా పడే అవకాశం ఉంది





### పాల ధరల భారం..

చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ అవసరమైన పాల ధరలను పెంచుతూ ప్రముఖ డైరీ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. అమూల్, మదర్ డెయిరీ సంస్థలు లీటర్ పాలపై రూ. 2 చొప్పున ధర పెంచాయి.

ఇది చిన్న మొత్తంగా అనిపించినా, నెలాఖరుకు వచ్చేసరికి సామాన్య కుటుంబాలపై గణనీయమైన భారాన్ని మోపుతోందిం

### ముంచుకొస్తున్న 'గ్యాస్' ముప్పు..

ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతున్న జనాలకు గ్యాస్ సిలిండర్ రూపంలో మరో ముప్పు పొంచి ఉంది. త్వరలోనే సిలిండర్ ధరలు మళ్లీ పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాల అంచనా. అయితే వంట గ్యాస్ ధర పెరిగితే అది పరోక్షంగా అన్ని సేవలపై ప్రభావం చూపుతుంది

### వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులూ ప్రియమే!

కేవలం ఆహార పదార్థాలే కాదు, నిత్యం వాడే సబ్బులు, షాంపూల ధరలు కూడా దాదాపుగా పెరగనున్నాయి. ఎఫ్.ఎం.సి.జి కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయం పెరగడంతో ఆ భారాన్ని వినియోగదారులపైకి నెట్టేందుకు సిద్ధమవుతున్నాయి

ఒకవైపు తక్కువ జీతాలు, మరోవైపు ఆకాశాన్నంటుతున్న ధరలు. దేనికోసం ఖర్చు చేయాలో, దేనిని ఆపాలో అర్థం కానీ పరిస్థితి. రోజురోజుకూ పెరుగుతున్న ఈ ధరలు సామాన్యుడి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని సామన్య మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సామాన్యుడి ఆవేదన..

వరుసగా పెరుగుతున్న ధరలు సామాన్యుడి కొనుగోలు శక్తిని కుంగదీస్తున్నాయి. ఆదాయాలు పెరగకపోయినా, ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతుండటంతో పొదుపు అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. ఈ ధరల పెరుగుదల గొలుసుకట్టు చర్యగా మారి అన్ని రంగాలపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం జోక్యం చేసుకుని పన్నులు తగ్గించడం లేదా సబ్సిడీలు పెంచడం ద్వారా ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో సామాన్యుడు కనీస అవసరాలను తీర్చుకోవడమే గగనమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

# స్వచ్ఛంద సేవతోనే పరమానందం





-•శభరిమళ భక్తులకు అన్నదాన సేవలో 'జనగామ తిరుపతి '

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

శబరిమల యాత్రకు వచ్చే లక్షలాది మంది అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో శబరిమలలోని నారాయణ తోడు అన్నదాన మందిరంలో గత కొన్ని రోజులుగా నిరంతర అన్నదాన సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

?ఈపవిత్రమైన సేవా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం, పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని ప్రాంతానికి చెందిన జనగామ తిరుపతి పాల్గొని తన వంతు సేవలు అందిస్తున్నారు. శబరిమల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, స్వామివారికే స్వయంగా అన్నదానం చేస్తున్నారనే భావనతో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ప్రతినిధులు రాచర్ల రమేష్ గురుస్వామి, రవిచంద్రన్ గురుస్వామితో కలిసి ఆయన ఈస్వచ్ఛంద సేవలో చురుగ్గా పాల్గొంటున్నారు. స్వచ్ఛంద సేవతో పరమానందం పొందుతు మానవసేవనె మాధవ సేవాగా భావిస్తున్నారు. ఈసందర్భంగా జనగామ తిరుపతి మాట్లాడుతూ..

"కలియుగ ప్రత్యక్ష దైవం శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు శభరిమల లోని నారాయణ తోడు "ాదీూూా అన్నదానం మందిరంలో ఉండి అన్నదాన సేవ చేసే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉంది అని సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి ఒక్క భక్తుడినిలో 'అయ్యప్ప స్వామి' రూపంలో చూస్తూ ఇక్కడ అన్నప్రసాదం వడ్డించడం మానసిక తృప్తిని ఇస్తోంది అని అన్నారు. ?సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆకలి తీరుస్తూ, వారి యాత్రను సుఖమయం చేయడమే ధ్యేయంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు శ్రీ అయ్యప్ప దాస్ గారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని ఈ సేవలు నిరంతరం శబరిమళలో దేవాలయం తెరిచి ఉన్నన్ని రోజులు ఇక్కడ అన్నదానం మందిరంలో సేవలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు సద్వినియోగం చేసుకోవాలిని కోరారు

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి



**•బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ విమర్శలు హాస్యస్పదం**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ )

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని వెంటనే కొనుగోలు వేగవంతం చేయాలని

ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం వారి ఆధ్వర్యం లో పత్రిక సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తున్నందున రైతుల పక్షాన మండు వేసవిలో రైతులు కల్లాల్ల (ఐకేపీ )వద్దే పడిగాపులు కాస్తున్నారన్నారు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటనలో భాగంగా వడ్లు కొనకుండా కల్లాల వద్ద ఫోటోలకు పోజులు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు ఎవడ్ల కొనుగోలు ఎప్పుడూ పూర్తి చేస్తారు ముందు అది తేల్చాలని డిమాండ్ చేశారు .ఇప్పటివరకు వర్షాలు ఎన్ని సార్లు పడ్డ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఒకవైపు 42.5 కాంట పెట్టడం క్వింటాలుకు 5 కిలోల వడ్లు రైతులను దోపిడి చేయడం అన్నారు.రైతుల విషయం లో అప్పుడు బీ ఆర్ ఎస్ చేసిందే కాంగ్రెస్ చేస్తుందని ఎద్దేవ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ పెట్రోల్ ధర రు.3 రూపాయలు పెంచిందని కేంద్ర ప్రభుత్వన్నీ నిందించడం సరికాదన్నారు. మీ ప్రభుత్వం అధికారం లో ఉన్న 10 సంవత్సరాల్లో కేంద్రం పెంచక పోయిన తెరాస ప్రభుత్వం ఎన్ని సార్లు పెంచింది లెక్కలు తీయమంటారా అని ప్రశ్నించారు. ఒక వైపు ప్రపంచ దేశాల్లో సంక్షోభం వాటిల్లిందని పశ్చిమ ఆసియ లో యుద్ధం వలన ఎగుమతులు నిలిచిపోయాయని ఇటు ఇంధన ఎగుమతులు పెరిగితే డాలర్ రేటు పెరిగి మన రూపాయి విలువ తగ్గుతుందని తెలిపారు

ప్రధాని మోదీ ముందు చూపుతో ఇంధన వాడకలు తగ్గించి , విదేశీ వస్తువుల వాడకం తగ్గించి,స్వదేశీ వస్తువులు కొనుగోలు చేసి భారత్ కు ఆర్థిక సంక్షోభం రాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారని,. కానీ బీ ఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీలు ఇవేమీ పట్టిలేకుండా, ఈ దేశం లో ప్రజా సమస్యలు లేనట్టు అనవసర విషయాల పై దృష్టి పెట్టడం విడ్డూరం అన్నారు,వెంటనే ఐకేపీ కేంద్రం లో నిలిచి ఉన్న ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో కొనుగోలు చెయ్యకపోతే భారతీయ జనతా పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి,ఉపాధ్యక్షులు తిరుపతి, మీసా స్వామి,శక్తి కేంద్ర ఇంచార్జి లు మహేష్, స్వామి,వేణుగోపాల్, దిటి సత్తయ్య, చిగురు వెంకన్న, ఉపసర్పంచ్ నక్కల రాజు, ఎల్లం, పున్నం అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో రోజూ కొబ్బరి నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు.. ఒక నెల రోజుల పాటు ట్రై చేయండి



కొబ్బరి నీళ్లు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సహజ పానీయంగా చాలా మంది తాగుతుంటారు. రుచితోపాటు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూడా ఇవి ప్రజాదరణ పొందాయి. అయితే రోజూ ఒక నెలపాటు కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో కొన్ని నెమ్మదిగా కనిపించే మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒక్కసారిగా కనిపించకపోయినా, క్రమంగా శరీరానికి ఉపశమనం, సమతుల్యతను అందిస్తాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సహజంగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం మరింత హైడ్రేటెడ్‌గా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి మేలు..


పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పనితీరు, నరాల సంకేతాలు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని చెబుతున్నారు. శరీరంలో పొటాషియం లోపం ఉన్నవారికి ఇది సహజమైన మద్దతు అందిస్తుందని పేర్కొంటున్నారు. కొబ్బరి నీళ్లు తేలికగా జీర్ణమవుతాయి. కొంతమంది రోజూ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా భోజనం తరువాత భారంగా అనిపించడం తగ్గినట్టు గమనించవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. చక్కెర పానీయాలతో పోలిస్తే కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తూ, ఒక్కసారిగా షుగర్ పెరగకుండా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శరీరం కొంత ఉత్సాహంగా అనిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

### చర్మ సంరక్షణకు..

తగినంత హైడ్రేషన్ వల్ల చర్మంపై కూడా ప్రభావం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడం ద్వారా చర్మం మసకబారినట్టు కనిపించడం తగ్గించి కొంత తేమగా కనిపించేందుకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పోలిస్తే తక్కువ చక్కెర కలిగి ఉన్నప్పటికీ, పూర్తిగా షుగర్ లేనివి కావని వైద్యులు గుర్తు చేస్తున్నారు. సాధారణ పరిమితిలో రోజుకు ఒకసారి తాగడం ఆరోగ్యవంతులలో రక్తంలో చక్కెర స్థాయిలను పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు పరిమాణాన్ని నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు కనిపించకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరికి అధికంగా తాగితే పొటాషియం ఎక్కువై కడుపు ఉబ్బరం లేదా అసౌకర్యం కలిగే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అద్భుత మార్పులు జరగకపోయినా, శరీరం తేలికగా, తాజాగా, సమతుల్యంగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## హైహీల్స్ ధరించే మహిళలు తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇవి దీర్ఘకాలంలో ఏమవుతుందంటే

హైహీల్స్ ను ఫ్యాషన్‌లో భాగంగా చాలా మంది మహిళలు రోజువారీ జీవితంలో ఉపయోగిస్తుంటారు. ఉద్యోగాలు, పార్టీలతోపాటు ప్రత్యేక సందర్భాల్లో ఇవి ఆకర్షణీయంగా కనిపించేందుకు సహాయపడతాయని భావిస్తారు. అయితే ఎక్కువసేపు, తరచుగా హైహీల్స్ ధరించడం వల్ల శరీర భంగిమ, కాళ్ల సమతుల్యత, ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం సహజంగా తల, వెన్నెముక, నడుము, పాదాలు సమతుల్యంగా పనిచేసేలా నిర్మాణమైంది. కానీ హైహీల్స్ ధరించినప్పుడు పాదం వెనుక భాగం ఎత్తుగా ఉండటం వల్ల శరీర బరువు ముందుభాగానికి మళ్లుతుంది. దీంతో శరీరం సమతుల్యత కోసం వెన్నెముక, మోకాళ్లు, నడుము తమ స్థానాలను మార్చుకోవాల్సి వస్తుంది. ఈ మార్పులు ఎక్కువకాలం కొనసాగితే నడుము భాగంపై ఒత్తిడి పెరిగి నొప్పి, గట్టిపడిన భావన రావచ్చని నిపుణులు చెబుతున్నారు. మెడ, భుజాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. హైహీల్స్ తరచుగా ఉపయోగించే వారిలో కాళ్ల అలసట, కాలి కండరాల బిగుతు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.



### శరీర సమతుల్యతపై ప్రభావం..

అంతేకాకుండా హైహీల్స్ వల్ల శరీర సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పాదం నేలను తాకే భాగం తగ్గిపోవడం వల్ల నిలబడటం, నడవడం కష్టమవుతుంది. ముఖ్యంగా మెట్లు, అసమాన ఉపరితలాలపై జారి పడే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆర్థోపెడిక్ పరిశీలనల ప్రకారం హైహీల్స్ ఎక్కువగా వాడేవారిలో కాలి మడమ మెలికలు, పాదం ముందుభాగంపై అధిక ఒత్తిడి, కాలి కండరాల బలహీనత వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడటం వల్ల పాదాల ఆకృతిలో కూడా మార్పులు రావచ్చని పేర్కొంటున్నారు. హైహీల్స్ ధరించినప్పుడు కాలి వెనుక భాగంలోని కండరాలు చిన్న స్థితిలోనే ఎక్కువసేపు ఉండాల్సి వస్తుంది. దీని వల్ల అవి గట్టిపడి, ఫ్లాట్ ఫుట్‌వేర్ ధరించినప్పుడు అసౌకర్యం కలిగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అకిలీస్ టెండన్ గట్టిపడటం వల్ల నడక తీరు కూడా ప్రభావితమవవచ్చని హెచ్చరిస్తున్నారు. పాదాలపై శరీర బరువు ముందుభాగానికి ఎక్కువగా పడటం వల్ల బనియన్స్, హామర్ టోస్ వంటి సమస్యలు క్రమంగా అభివృద్ధి చెందుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి ఒక్కసారిగా కాకుండా సంవత్సరాల పాటు ఒత్తిడి వల్ల ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

### తరచూ శ్రేయస్కరం కాదు..

అయితే అప్పుడప్పుడు హైహీల్స్ ధరించడం వల్ల పెద్దగా హాని ఉండకపోవచ్చు. కానీ రోజూ గంటల తరబడి ఉపయోగించడం వల్ల సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. హైహీల్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ ఎత్తు ఉన్న హీల్స్ ఎంపిక చేసుకోవడం, రోజంతా ఒకే ఫుట్‌వేర్ వాడకుండా మధ్యలో మారుస్తూ ఉండటం, కాళ్లకు సరైన సపోర్ట్ ఇచ్చే పాదరక్షలు ఉపయోగించడం మంచిది. కాలి కండరాలు, పాదాలకు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం ద్వారా వంపుదనం, బలం పెరుగుతుంది. అలాగే ఎక్కువసేపు నిలబడాల్సిన ఉద్యోగాల్లో సౌకర్యవంతమైన ఫుట్‌వేర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీర భంగిమ, నడక, పాదాల ఆరోగ్యం వంటి అంశాలపై చిన్న చిన్న అలవాట్లు కూడా దీర్ఘకాల ప్రభావం చూపుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

## నిద్ర రావడం లేదని రాత్రి పూట మెలటోనిన్ సప్లిమెంట్లను వాడుతున్నారా అయితే జాగ్రత్త

ఆధునిక జీవనశైలి కారణంగా నిద్ర సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒత్తిడి, ఎక్కువసేపు మొబైల్, స్క్రీన్‌ల వినియోగం, రాత్రివేళల్లో కృత్రిమ వెలుతురు వంటి కారణాలతో చాలామంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో త్వరగా నిద్ర పట్టేందుకు మెలటోనిన్ సప్లిమెంట్ల వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే వీటిని ఎక్కువకాలం వాడటం ఆరోగ్యానికి హానికరమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్ అనేది మన శరీరంలో సహజంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్. ఇది నిద్ర-మెలకువ చక్రాన్ని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మెలటోనిన్ సప్లిమెంట్లు ఈ సహజ హార్మోన్‌లా పనిచేసి శరీరానికి విశ్రాంతి సమయం వచ్చిందని సంకేతం ఇస్తాయి. దీంతో త్వరగా నిద్ర పట్టేందుకు, నిద్ర నాణ్యత మెరుగుపడేందుకు సహాయపడతాయి.





### సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం..

అయితే నిద్ర సమస్యలు ఎక్కువ కావడంతో చాలామంది మెలటోనిన్‌ను అధికంగా లేదా నిరంతరం వినియోగించడం ప్రారంభిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడితే శరీరంలోని సహజ నిద్ర చక్రం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మెలటోనిన్‌ను ఎక్కువకాలం వాడటం వల్ల పగటి సమయంలో మత్తుగా ఉండటం, తలనొప్పి, తల తిరగడం, మెదడు మందగించినట్టుగా అనిపించడం వంటి సమస్యలు రావచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందిలో అలసట, ఏకాగ్రత లోపం కూడా కనిపిస్తాయి. అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా మెలటోనిన్ వాడితే శరీరంలో సహజంగా మెలటోనిన్ ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా సప్లిమెంట్లు ఆపిన తరువాత సహజంగా నిద్రపోవడం మరింత కష్టమయ్యే ప్రమాదం ఉంటుంది. అలాగే నిద్ర సమయం పెరిగినా, నిద్ర నాణ్యత తగ్గిపోతుందని చెబుతున్నారు.

### తాత్కాలిక పరిష్కారం మాత్రమే..

మెలటోనిన్‌ను తాత్కాలిక పరిష్కారంగా మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా 2 నుంచి 6 వారాల మధ్య మాత్రమే వాడటం మంచిదని పేర్కొంటున్నారు. నిద్ర సమస్యలు తగ్గిన తరువాత వీటిని ఆపేయాలని సూచిస్తున్నారు. మెలటోనిన్ తీసుకున్న తరువాత మత్తు ఎక్కువగా ఉండటం, అలసట, విచిత్రమైన కలలు రావడం లేదా ఎలాంటి ప్రయోజనం కనిపించకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వినియోగం నిలిపివేయాలని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమికి కారణమయ్యే ఒత్తిడి, ఆందోళన, చెడు నిద్ర అలవాట్లు వంటి మూల కారణాలను కూడా పరిష్కరించడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువకాలంగా మెలటోనిన్ వాడుతున్నవారు ఒక్కసారిగా ఆపకుండా మోతాదును క్రమంగా తగ్గించడం మంచిదని చెబుతున్నారు. మెలటోనిన్‌ను వాడేటప్పుడు తక్కువ మోతాదుతో ప్రారంభించి, నిద్రకు అరగంట నుంచి గంట ముందు తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. నిద్ర సమస్యలు కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించడం అవసరమని హెచ్చరిస్తున్నారు.

## నాలుకపై కనిపించే రంగు, మచ్చలను బట్టి ఎలాంటి వ్యాధులు ఉన్నాయో ఇలా చెప్పవచ్చు



మన శరీరంలో ఏదైనా సమస్య ప్రారంభమైతే ముందుగా కొన్ని చిన్న సంకేతాల రూపంలో కనిపిస్తుంది. ఇలా సంకేతాలను చూపించే వాటిలో నాలుక కూడా ఒక ముఖ్యమైన సూచికగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాలుక రంగు, పైపొర, ఆకారం, మచ్చలు వంటి మార్పులు శరీర ఆరోగ్య పరిస్థితిపై సంకేతాలు ఇవ్వగలవని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా నిర్లక్ష్యం చేసే ఈ మార్పులు కొన్నిసార్లు పోషకాహార లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చని చెబుతున్నారు. ఆరోగ్యకరమైన నాలుక సాధారణంగా లేత గులాబీ రంగులో ఉంటుంది. ఇది సరైన పోషకాహారం, తగినంత నీరు తీసుకోవడం, మంచి నోటి పరిశుభ్రతను సూచిస్తుంది. పలుచని తెల్లటి పొర ఉండటం సహజమని నిపుణులు చెబుతున్నారు.

### ఐరన్, విటమిన్ బి12 లోపం ఉంటే..

నాలుక చాలా పలుచగా లేదా తెల్లగా కనిపిస్తే అది ఐరన్ లోపం, విటమిన్ బి12 కొరత లేదా రక్తహీనతకు సంకేతం కావచ్చు. కొన్నిసార్లు దీర్ఘకాలిక అలసట లేదా శరీరంలో శక్తి లోపాన్ని కూడా ఇది సూచిస్తుందని చెబుతున్నారు. నాలుకపై మందమైన తెల్లని పొర కనిపిస్తే అది నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం, డీహైడ్రేషన్, ధూమపానం వంటి కారణాలతో అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాగే ఫంగల్ ఇన్ఫెక్షన్, ఐరన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి సమస్యలకు కూడా ఇది సంకేతం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నాలుకపై పసుపు రంగు పొర కనిపించడం సాధారణంగా మృత కణాలు, బ్యాక్టీరియా లేదా ఆహార అవశేషాలు పేరుకుపోవడం వల్ల జరుగుతుంది. ఇది ఎక్కువగా తాత్కాలికమే అయినప్పటికీ, కొన్నిసార్లు జీర్ణ సమస్యలు లేదా జాండిస్ వంటి సమస్యలకు కూడా సూచనగా భావించాలి.

# వేసవిలో కిడ్నీల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే.. ఈ సూచనలు పాటించాలి..

గతేడాది కన్నా 2026లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలతో వేసవి ఉండబోతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. సాధారణంగా ఈ సమయంలో ప్రజలు చల్లగా ఉండటం, నీళ్లు ఎక్కువగా తాగడం గురించి మాత్రమే ఆలోచిస్తారు. అయితే శరీరంలో, ముఖ్యంగా కిడ్నీలలో, కనిపించని ఆరోగ్య సంక్షోభం మెల్లగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. అంతర్జాతీయ నెఫ్రాలజీ సంఘం గణాంకాల ప్రకారం, 2023లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 788 మిలియన్ మందికి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ఉన్నట్లు అంచనా. భారత్‌లోనే 138 మిలియన్ మంది దీనితో బాధపడుతున్నారు. వేడి తీవ్రత పెరుగుతున్న కొద్దీ కిడ్నీ ఆరోగ్యం మౌనంగా దెబ్బతింటోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్చి నుంచి మే వరకు దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ రోజులు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో చెమట పట్టడం, దాహం మాత్రమే కాకుండా కిడ్నీలపై పడే ఒత్తిడిని ముందుగానే గుర్తించడం అత్యవసరమని వైద్యులు తెలియజేస్తున్నారు.

### వేడి ఎక్కువగా ఉంటే..

కిడ్నీలు శరీరంలో ద్రవ సమతుల్యతను నియంత్రించడం, వ్యర్థాలను తొలగించడం, రక్తపోటును సమతుల్యం చేయడం వంటి కీలక పనులు చేస్తాయి. కానీ అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ వ్యవస్థలో అంతరాయం కలుగుతుంది. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు శరీరం చల్లబడేందుకు రక్తప్రసరణను చర్మం వైపు మళ్లిస్తుంది. దీని వల్ల కిడ్నీలకు చేరే రక్తప్రవాహం తగ్గిపోతుంది. దీనిని రెనల్ హైపోపర్ఫ్యూషన్ అంటారు. ఇదే సమయంలో డీహైడ్రేషన్ కలిసివస్తే, కిడ్నీలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, విషపదార్థాలను అధికంగా ఫిల్టర్ చేయాల్సిన పరిస్థితి వస్తుంది. పరిశోధనలు సూచిస్తున్నట్లుగా, భారత్‌లో బయట పనిచేసే కార్మికుల్లో తెలియని కారణాలతో వచ్చే



కిడ్నీ వ్యాధి పెరుగుతోంది. దీని ప్రధాన కారణాలు నిరంతర వేడి ఒత్తిడి, తగినంత నీరు తీసుకోకపోవడమే అని నిపుణులు తెలియజేస్తున్నారు.

### వీరికి ప్రమాదం ఎక్కువ..

కొన్ని వర్గాల వారు ఎక్కువ ప్రమాదంలో ఉంటారు. వృద్ధులు దాహం గుర్తించే సామర్థ్యం తగ్గిపోవడం వల్ల ప్రమాదంలో ఉంటారు. రైతులు, కూలీలు, వీధి వ్యాపారులు వంటి బయట పనిచేసేవారు నేరుగా ఎండలో ఉండడం వల్ల ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇప్పటికే హైపర్‌టెన్షన్, డయాబెటిస్ లేదా ప్రారంభ దశ కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఈ వేడి మరింత ప్రమాదకరం. వారి కిడ్నీలు అదనపు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కిడ్నీ ఒత్తిడికి సంబంధించిన లక్షణాలు చాలా సున్నితంగా ఉంటాయి. ఇవి సాధారణ వేసవి అలసటగా కనిపించవచ్చు. మూత్రం తగ్గిపోవడం, 6-12 గంటల పాటు మూత్ర విసర్జన లేకపోవడం ముఖ్య హెచ్చరిక. మూత్రం గాఢమైన రంగులో (గోధుమ లేదా కోక్ రంగు) కనిపించడం తీవ్రమైన డీహైడ్రేషన్ లేదా మసిల్ బ్రేక్‌డౌన్ సంకేతం కావచ్చు. కాళ్లు లేదా ముఖంలో అకస్మాత్తుగా వాపు రావడం కూడా కిడ్నీలు సరిగా పనిచేయడం లేదనే సూచన. అలాగే మానసిక గందరగోళం, చిరాకు, దిక్కుతోచకపోవడం వంటి లక్షణాలు ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సూచిస్తాయి. ఇది మెదడు, కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తుంది.

### ఈ సూచనలు పాటించాలి..

ఇక వేసవిలో కిడ్నీల సంరక్షణకు చర్యలు తీసుకోవడం చాలా అవసరం. వేసవిలో కిడ్నీ రక్షణ కోసం కేవలం నీళు తాగడం సరిపోదు. సరైన హైడ్రేషన్ వ్యూహం అవసరం. దాహం వేసే వరకు వేచి ఉండకుండా తరచూ ద్రవాలు తీసుకోవాలి. ఉప్పు మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి పానీయాలు శరీరంలో కోల్పోయిన లవణాలను భర్తీ చేస్తాయి. బయట పనిచేసేవారు ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాస్ నీరు తాగడం మంచిది. వేసవిలో ఎక్కువ నీరు కలిగిన పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. పుచ్చకాయ, తర్బూజా, ద్రాక్ష వంటి పండ్లు, దోసకాయ, సొరకాయ వంటి కూరగాయలు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. అత్యధిక ప్రోటీన్ ఆహారాన్ని ఎండ ఎక్కువగా ఉన్న సమయాల్లో తగ్గించడం మంచిది. ఎందుకంటే ప్రోటీన్ మెటబాలిజం వల్ల నీటి అవసరం పెరిగి కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం నివారించాలి. టీ, కాఫీ, మద్యం వంటి పానీయాలు ద్రవ నష్టం పెంచుతాయి కాబట్టి పరిమితంగా తీసుకోవాలి. శరీరం వేడెక్కినప్పుడు కాళ్లను చల్లని నీటిలో ఉంచడం వంటి చిన్న మార్పులు కూడా శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. వాతావరణ మార్పులతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు కూడా మారాలి. 45 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతల సమయంలో కిడ్నీలు సులభంగా దెబ్బతినే అవకాశం ఉంది. ఈ వేసవిలో కిడ్నీ సంరక్షణను తప్పనిసరిగా తీసుకోవాల్సిన చర్యగా భావించాలి. మూత్రాన్ని గమనించడం, నీడలో ఉండడం, సరైన హైడ్రేషన్ పాటించడం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

## ఒంట్లో వేడి పెరిగి చాలా ఇబ్బందిగా ఉందా.. ఈ టిప్స్ మీ కోసమే..!



ఎండాకాలం వచ్చిందంటే చాలు ఎండలు మండిపోతాయి. ఈ ఎండలవల్ల నిత్యం శరీర ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరం డీహైడ్రేట్ అవుతుంది. దాంతో తరచూ ఒళ్లు అలసిపోయి నీరసం ఆవహిస్తుంది. ఏం చేయాలన్నా ఇబ్బందిగా ఉంటుంది. శరీరం సహకరించదు. అలాంటి పరిస్థితి రావద్దంటే శరీరాన్ని డీహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు పెరుగకుండా చూసుకోవాలి. అందుకోసం కొన్ని చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. మరి ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు చూద్దాం..

1. రోజూ రెండు కప్పుల తాటి బెల్లం కలిపిన నీళ్లను తాగడం ద్వారా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
2. ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు తాగడం ద్వారా కూడా శరీరంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోయి చల్లబడుతుంది.
3. అదేవిధంగా రోజూ ఉదయం కొబ్బరి నూనె లేదా పొద్దు తిరుగుడు నూనెతో శరీరానికి మర్దన చేసుకుని స్నానం చేయడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
4. క్రమం తప్పకుండా ఎర్ర మందారం టీ తాగడంవల్ల కూడా శరీర ఉష్ణోగ్రతలు తగ్గుతాయి.
5. కుంకుమ పువ్వు కలిపిన పాలు తాగడం ద్వారా కూడా శరీరంలో వేడిని తగ్గించుకోవచ్చు.
6. అంతేగాక మెంతులను వేయించి, పొడిచేసి రోజూ గోరు వెచ్చటి నీటితో కలిపి తాగడం ద్వారా కూడా ఒంట్లో వేడిని తగ్గించుకోవచ్చు.
7. సోంపు, జీలకర్ర, ధనియాలు రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు తాగడంవల్ల కూడా ఒంట్లో వేడి తగ్గుతుంది.
8. దానిమ్మ గింజల్లో కూడా శరీరంలోని వేడిని తగ్గించే లక్షణం ఉంది. రెండు మూడు రోజులకు ఒకసారైనా దానిమ్మ గింజలు తినడం లేదా దానిమ్మ రసం తాగడంవల్ల శరీరం చల్లగా ఉంటుంది.
9. అదేవిధంగా వేడిచేసే ఆహార పదార్థాలైన పుల్లటి పండ్లు, బీట్‌రూట్‌లు, క్యారెట్‌లను వేసవిలో ఎక్కువగా తినకుండా ఉండటం ద్వారా కూడా శరీర ఉష్ణోగ్రతలను అదుపులో పెట్టుకోవచ్చు.

## దేశంలో ఏటా పెరిగిపోతున్న కిడ్నీ వ్యాధులు..

- 30 ఏళ్ల నుంచే పరీక్షలు తప్పనిసరి అంటున్న నిపుణులు..



మూత్రపిండాల ఆరోగ్యం సాధారణంగా తీవ్ర లక్షణాలు కనిపించే వరకు నిర్లక్ష్యానికి గురవుతుంటుంది. అయితే ప్రస్తుతం దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిభారత్‌లో ప్రధాన ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. ఇతర వ్యాధులతో పోలిస్తే కిడ్నీ సమస్యలు చాలా కాలం వరకు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా మెల్లగా అభివృద్ధి చెందుతాయి. లక్షణాలు బయటపడే సమయానికి కిడ్నీలకు గణనీయమైన నష్టం జరిగే అవకాశం ఉంటుంది. అందుకే 30 ఏళ్ల వయస్సు నుంచే కిడ్నీ ఆరోగ్య పరీక్షలు ప్రారంభించడం అత్యంత కీలకమని వైద్యులు చెబుతున్నారు. భారత్‌లో కిడ్నీ వ్యాధుల భారం వేగంగా పెరుగుతోంది. తాజా పరిశోధనల ప్రకారం 2011-2017 మధ్య కాలంలో సుమారు 11 శాతం ఉన్న జఖణ ప్రబలత 2018-2023 మధ్య కాలంలో 16 శాతానికి పైగా పెరిగింది. ఇది పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో సూచిస్తోంది. ఈ పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. వేగవంతమైన పట్టణీకరణ, కూర్చునే జీవనశైలి, అసమతుల ఆహారం, పెరుగుతున్న స్థూలకాయం కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తున్నాయి. అదనంగా, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ కేసులు భారత్‌లో అధికంగా ఉండటం కూడా కిడ్నీ నష్టానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

### ముందే పరీక్షలు చేయించడం మంచిది..

కిడ్నీ వ్యాధులలో అత్యంత ప్రమాదకర అంశం ఏంటంటే, ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. చాలా మంది తమ కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గిపోతున్నదని తెలియకుండా సాధారణ జీవితం కొనసాగిస్తుంటారు. అందువల్ల ముందస్తు గుర్తింపు అత్యంత అవసరం. గతంలో కిడ్నీ వ్యాధులను వృద్ధులకు మాత్రమే సంబంధించిన సమస్యగా భావించేవారు. అయితే ప్రస్తుతం ఈ ధోరణి మారుతోంది. 30లు, 40ల్లో ఉన్నవారిలో కూడా కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయి. ఇది ముందస్తుగా వచ్చే డయాబెటిస్, రక్తపోటు, స్థూలకాయం వంటి సమస్యలతో సంబంధం కలిగి ఉంది. ఈ వ్యాధులు నియంత్రణలో లేకపోతే కిడ్నీలలోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతింటాయి. దీని వల్ల శరీరంలోని వ్యర్థాలను, అదనపు ద్రవాన్ని తొలగించే కిడ్నీల సామర్థ్యం తగ్గిపోతుంది. 30 ఏళ్ల వయస్సు తర్వాత స్క్రీనింగ్ ప్రారంభించడం ద్వారా లక్షణాలు కనిపించకముందే కిడ్నీ సమస్యలను గుర్తించవచ్చు. సీరమ్ క్రియాటినిన్, ఈజీఎఫ్ఆర్ యూరిన్ అల్బ్యుమిన్ వంటి పరీక్షలు ప్రారంభ దశలోనే అసాధారణతలను గుర్తించడంలో సహాయపడతాయి. ముందుగానే గుర్తిస్తే జీవనశైలి మార్పులు, మందులతో వ్యాధిని నియంత్రించవచ్చు.

### కిడ్నీ వ్యాధులకు కారణాలు ఇవే..

కిడ్నీ వ్యాధులకు అనేక ప్రమాద కారకాలు ఉన్నాయి. ముఖ్యంగా డయాబెటిస్, హైపర్‌టెన్షన్ ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. భారత్‌లో జఖణ కేసుల్లో పెద్ద భాగం ఈ రెండు కారణాల వల్లనే వస్తున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి కాకుండా స్థూలకాయం, అధిక ఉప్పు వినియోగం, పొగ త్రాగడం, ఎక్కువగా పెయిన్‌కిల్లర్స్ వాడటం, కుటుంబంలో కిడ్నీ వ్యాధుల చరిత్ర ఉండటం వంటి అంశాలు కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు, వ్యవసాయ కార్మికుల్లో నీటి కొరత వంటి పర్యావరణ కారణాలు కూడా ప్రభావం చూపుతాయి. జఖణ ప్రధాన సవాలు దాని నిశ్శబ్ద ప్రగతి. ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు ఉండవు. కాళ్ల వాపు, అలసట, మూత్రంలో మార్పులు, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించే సమయానికి కిడ్నీల పనితీరు గణనీయంగా తగ్గిపోయి ఉంటుంది. అయితే ముందస్తు గుర్తింపు ద్వారా పరిస్థితిని పూర్తిగా మార్చుకోవచ్చు. సమయానికి చికిత్స తీసుకుంటే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం ద్వారా వ్యాధి ప్రగతిని నెమ్మదింప చేయవచ్చు.

# మహిళల్లో పెరుగుతున్న గుడ్ గర్ల్ సిండ్రోమ్ సమస్య.. ఏంటిది.. దీని వల్ల ఏం జరుగుతుంది..?

గుడ్ గర్ల్ సిండ్రోమ్ అనేది అధికారిక వైద్య నిర్ధారణ కాకపోయినా, సమాజం విధించిన అంచనాల ప్రభావంతో ఏర్పడే ప్రవర్తనా నమూనాగా నిపుణులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో మహిళలు పరిపూర్ణంగా కనిపించడానికి, ఇతరుల అభిమానం పొందడానికి తమ వ్యక్తిగత అవసరాలను అణచివేస్తుంటారు. దీని వల్ల పీపుల్ ప్లీజింగ్, గొడవల పట్ల భయం, స్వీయ హద్దులను నిర్ధారించలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాగే ఈ సింద్రోమ్ వల్ల మహిళలలో హార్మోన్ అసమతుల్యతలు పెరుగుతున్నాయని, బయటకు ఒత్తిడి కనిపించకుండా ఎప్పుడూ అంచనాలకు తగ్గట్టు ఉండాలనే ప్రయత్నం శరీరంలో నిరంతర ఒత్తిడిని కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా భావోద్వేగాలను ఎక్కువ కాలం అణచివేయడం వల్ల శరీరం ఎప్పుడూ స్ట్రెస్ మోడ్ లోనే ఉండిపోతుంది. న్యూరోసైన్స్ అండ్ బయో బిహేవియరల్ రివ్యూస్ వంటి పరిశోధనలు భావోద్వేగ ఒత్తిడి కారణంగా హార్మోన్లలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని సూచిస్తున్నాయి.

### కార్టిసాల్ స్థాయిలు నిరంతరంగా అధికమే..

మాలిక్యులర్ సైకియాట్రీ పరిశోధన ప్రకారం, నిరంతరం ఇతరుల ఆమోదం కోసం ప్రయత్నించడం, వైఫల్య భయం ఉండటం వంటివి మెదడులో థ్రెట్ సిగ్నల్‌ను కలిగిస్తాయి. దీంతో హైపోథాలమస్-పిట్యూటరీ-అడ్రినల్ యాక్సిస్ సక్రియమై హార్మోన్ సమతుల్యత దెబ్బతింటుంది. ఈ ప్రక్రియలో ముఖ్యంగా కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా ఇది తాత్కాలికంగా పెరిగి తగ్గిపోవాలి. కానీ పరిపూర్ణత కోసం ఎప్పుడూ ఒత్తిడిలో ఉండే మహిళలలో ఇది నిరంతరం ఎక్కువగా ఉంటుంది. 2025లో లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రైనాలజీ



జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, అధిక కార్టిసాల్ వల్ల ప్రొజెస్టిరోన్ తగ్గిపోవడం జరుగుతుంది. దీనివల్ల మెన్స్ట్రువల్ సమస్యలు, మొటిమల వంటి సమస్యలు వస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే, ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరగడం ద్వారా పోలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. అధిక కార్టిసాల్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ పెరిగి, దాన్ని నియంత్రించేందుకు శరీరం ఎక్కువ ఇన్సులిన్ విడుదల చేస్తుంది. దీని ఫలితంగా పొట్ట చుట్టూ కొవ్వు పెరగడం, అండోత్పత్తి లోపాలు వస్తాయి.

### అనేక అనారోగ్య సమస్యలు..

ఈ సమస్య ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నప్పటికీ, విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు, ఆసియా కుటుంబాల్లో దీన్ని ఎక్కువగా గమనిస్తున్నామని పరిశోధనలు తెలుపుతున్నాయి. పాత విలువలను కొనసాగించే తల్లిదండ్రుల ఒత్తిడి కూడా ఈ పరిస్థితికి కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. గుడ్ గర్ల్ సింద్రోమ్ వల్ల శరీరంలో అనేక హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. నెలసరిలో మార్పులు, అండోత్పత్తి ఆగిపోవడం (అమెనోరియా), నిద్రలేమి, నిరంతర అలసట వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఆందోళన, మూడ్ స్వింగ్స్, మెదడు మబ్బుగా ఉండటం వంటి న్యూరోలాజికల్ లక్షణాలు కూడా కనిపిస్తాయి. మెటాబాలిక్ మార్పుల కారణంగా కఠినమైన డైట్ పాటించినా బరువు తగ్గకపోవడం, థైరాయిడ్ పనితీరు మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవన్నీ భావోద్వేగ ఒత్తిడి, హార్మోన్ అసమతుల్యతల సంకేతాలుగా భావించాలి.

### ఈ సూచనలు పాటించాలి..

ఇక పరిస్థితిని ఎదుర్కోవడానికి నిపుణులు సూచనలు కూడా చేస్తున్నారు. థైరాయిడ్, ఇన్సులిన్, ప్రోక్రియేటివ్ హార్మోన్ల (గ్రా, ఖీగ్రా, ప్రోలాక్టిన్) కోసం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. గ్రజూగా లేదా థైరాయిడ్ సమస్యలు ఉంటే వెంటనే చికిత్స తీసుకోవడం ప్రారంభించాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను నియంత్రించవచ్చని వారు చెబుతున్నారు. వీటితో పాటు జీవనశైలి మార్పులు కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర హార్మోన్ సమతుల్యతను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే యోగా, వ్యాయామం ద్వారా శరీరంలోని ఫైట్ ఆర్ ఫ్లైట్ ప్రతిస్పందన తగ్గుతుంది. అదేవిధంగా భావోద్వేగాలను అణచివేయకుండా జర్నలింగ్ లేదా థెరపీ ద్వారా విడుదల చేయడం కూడా అవసరం. ఈ విధంగా ఒత్తిడిని తగ్గించడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. పరిపూర్ణత కోసం పరుగులు తీయడం కన్నా శారీరక-మానసిక సమతుల్యతను కాపాడుకోవడం ముఖ్యం. ఇతరుల ఆమోదం కంటే స్వీయ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మహిళలు నిజమైన ఆరోగ్యాన్ని సాధించగలరని నిపుణులు సూచిస్తున్నారు.

## తరచూ తలనొప్పి రావడానికి కారణాలు ఏంటి?

తలనొప్పి సాధారణ సమస్యే. చాలా మంది దీనిని వదిలించుకోవడానికి వివిధ పరిష్కార పద్ధతులను ప్రయత్నిస్తారు. అయితే పదే పదే తలనొప్పి వస్తుంటే మాత్రం.. దానికి కొన్ని కారణాలు ఉండొచ్చు. ఇవి ఎక్కువగా మన జీవనశైలి, ఆహార అలవాట్లు, నిద్ర విధానానికి సంబంధించినవే అని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..




### తలనొప్పికి ప్రధాన కారణాలు..

డీహైడ్రేషన్: రోజంతా తగినంత నీరు తాగకపోతే తలనొప్పి రావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా నొప్పి వస్తుంటే ముందుగా నీటి పరిమాణం పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

క్రమం తప్పిన ఆహార అలవాట్లు: సమయానికి భోజనం చేయకపోవడం లేదా భోజనం మానేయడం వల్ల తలనొప్పి రావచ్చు. కొందరికి ఎక్కువగా తీపి పదార్థాలు లేదా కార్బొహైడ్రేట్లు తీసుకున్న తర్వాత కూడా తలనొప్పి వస్తుంది. అలా ఉంటే ఆ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

నిద్ర లోపం: సరైన నిద్ర లేకపోవడం కూడా తలనొప్పికి ముఖ్య కారణం. ఆలస్యంగా నిద్రపోవడం, నిద్రకు ముందు భారమైన ఆహారం తినడం, సరైన భంగిమలో పడుకోకపోవడం వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరిగి తలనొప్పి వస్తుంది.

ఆరోగ్య సంబంధిత సమస్యలు: వాయు కాలుష్యం వల్ల వచ్చే జలుబు, అలెర్జీలు, శ్వాస సమస్యలు కూడా తలనొప్పికి కారణం కావొచ్చు. అలాగే అధిక ఒత్తిడి, ఆందోళన వల్ల వచ్చే హార్మోన్ మార్పులు కూడా తలనొప్పిని పెంచుతాయి.

### తలనొప్పి ఇలా తగ్గించుకోండి..

తలనొప్పి వచ్చినప్పుడు ఎక్కువగా నీరు తాగాలి. నుదురు, తల, చెవుల వెనుక భాగాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం మంచిది. కూర్చునేటప్పుడు వీపు నిటారుగా ఉంచాలి, పాదాలు నేలపై సరిగా పెట్టాలి. నిద్రకు ముందు మద్యం, పొగతాగడం మానేయాలి. తరచూ లేదా తీవ్రమైన తలనొప్పి ఉంటే తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి.

# చిన్న సినిమా.. పెద్ద ఎమోషన్!




ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను (వింటేజ్ వైబ్స్) తట్టిలేపిన ఈ సినిమా, నేడు థియేటర్లలో సందడి చేస్తోంది. మరి ఈ చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించింది? ఆ వింటేజ్ మ్యాజిక్ వర్కవుట్ అయిందా లేదా? మన పూర్తి రివ్యూలో చూద్దాం.

### కథ

ఈ చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం.

### విశ్లేషణ

దర్శకుడు కార్తికేయ 90ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్ధంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

### నటీనటుల ప్రతిభ

నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.

### సాంకేతిక విభాగం

ఆనంద్ గుర్రన అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు ఆత్మ వంటిది. ప్రతి ఎమోషనల్ సీన్‌ను తన మ్యూజిక్‌తో ఎలివేట్ చేశారు. పాటలు పర్వాలేదనిపించినా, నేపథ్య సంగీతం మాత్రం చాలా బాగుంది. నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి. ఎడిటింగ్ విభాగంలో ప్రథమార్ధంలో కొన్ని సాగదీత సీన్లపై మరింత దృష్టి పెడితే బాగుండేది. దీశీశ్రీశ్రీఎషశీశీస ఌ వాశీబ్ష్రాంఋఅ ఖీఅశ్రీఎ

### బలాలు

ఆకట్టుకునే కథ మరియు పల్లెటూరి వాతావరణం.
90స్ కిడ్స్‌కు కనెక్ట్ అయ్యే చిత్రలహరి ఎమోషన్.
హీరో హీరోయిన్ల నటన.
క్లైమాక్స్ మలుపు.

### బలహీనతలు

నెమ్మదిగా సాగే కథనం. గుర్తుండిపోయే పాటలు లేకపోవడం.

### ముగింపు

మొత్తానికి, 'దూరదర్శిని' పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒక మంచి విలేజ్ లవ్ స్టోరీని చూడాలనుకునే ప్రేక్షకులకు మంచి ఎంపిక. ముఖ్యంగా 90వ దశకంలో పెరిగిన వారికి ఈ సినిమా ఒక ఎమోషనల్ రైడ్.

# బెంగళూరుదే తొలి బెర్తు.. కింగ్స్ ఆశలపై నీళ్లు





- ప్లేఆఫ్స్ చేరుకున్న ఆర్‌సీబీ
- చెలరేగిన వెంకటేశ్, విరాట్
- 23 రన్స్ తేడాతో పంజాబ్‌పై గెలుపు

ధర్మశాల: డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరో టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపుతూ ఐపీఎల్ 19వ సీజన్‌లో అందరికంటే ముందుగా ప్లేఆఫ్స్ బెర్తు సొంతం చేసుకుంది. వెంకటేశ్ అయ్యర్ (40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 నాటౌట్)కు తోడు కింగ్ కోహ్లీ (37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58) అర్ధ శతకంతో సత్తా చాటడంతో ఆదివారం సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. 9 విజయాలు 18 పాయింట్లతో బెంగళూరు అగ్రస్థానంలోకి రాగా.. సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన పంజాబ్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం. దాంతో తమ చివరి మ్యాచ్‌లో గెలిచినా ఆ జట్టుకు ప్లేఆఫ్స్ బెర్తు గ్యారంటీ లేకుండా పోయింది.

హైస్కోరింగ్ పోరులో తొలుత ఆర్‌సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 పరుగుల భారీ స్కోరు చేసింది. దేవదత్ పడిక్కల్ (25 బంతుల్లో 45), టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా రాణించారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. శశాంక్ సింగ్ (27 బంతుల్లో 56) ఒంటరి పోరాటం చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయాడు. ఆర్‌సీబీ రసిఖ్ సలామ్ (3/36), భువనేశ్వర్ (2/38) రాణించారు. వెంకటేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

### శశాంక్ ఆశలు రేపినా..

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే చుక్కెదురైంది. ఆర్‌సీబీ పేస్ ఎటాక్ ధాటికి టాపార్డర్ కుదేలైంది. . వెటరన్ పేసర్ భువనేశ్వర్ ఇన్నింగ్స్ మూడో బంతికే ప్రియాంశ్ ఆర్య (0)ను డకౌట్ చేసి పంజాబ్‌ను దెబ్బతీశాడు. మూడో ఓవర్లో పడిక్కల్ పట్టిన క్యాచ్‌తో మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (2)ను వెనక్కిపంపగా.. రెండు బంతుల తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (1) రసిఖ్ సలామ్ ఔట్ స్వింగర్‌ను వెంటాడి కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో కింగ్స్ 19/3తో ఎదురీత మొదలు పెట్టింది. కూపర్ కనోలి (37), సూర్యాంశ్ షెడ్గే (35) క్రమం తప్పకుండా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ ప్రతిఘటించారు. కానీ, ఆర్‌సీబీ క్రమశిక్షణతో కూడిన బౌలింగ్, పదునైన ఫీల్డింగ్‌తో అడ్డుకుంది.

కూపర్‌ను 8వ ఓవర్లో షెఫర్డ్ పెవిలియన్ చేర్చగా.. స్పిన్నర్ సుయాశ్ వేసిన 11వ ఓవర్లో షెడ్గే.. లాంగాఫ్‌లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చాడు. అప్పటికి పంజాబ్ స్కోరు 93/5. ఈ దశలో సుయాశ్ తర్వాతి ఓవర్లో శశాంక్ సింగ్ మూడు సిక్సర్లతో చెలరేగి ఆశలు రేపాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన స్టోయినిస్ (37) వేగంగా ఆడి సహకరించాడు. కానీ, 17వ ఓవర్లో జోష్ హేజిల్‌వుడ్ అతన్ని ఎల్బీ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీసి ఆర్‌సీబీ గెలుపు ఖాయం చేశాడు. ఆఖరి ఓవర్లో 33 పరుగులు కావాల్సిన దశలో శశాంక్, అజ్మతుల్లా (14) ఔటవడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు.

### వెంకటేశ్ ఫటాపట్

తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీ మూడో ఓవర్లోనే ఓపెనర్ జాకబ్ బెథెల్ (11) వికెట్ కోల్పోయినా.. కోహ్లీ, పడిక్కల్ రెండో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యంతో బలమైన పునాది వేశారు. అజ్మతుల్లా బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా చక్కటి సిక్స్ కొట్టిన విరాట్ తన క్లాస్ షాట్లతో అలరించాడు. ఎదుర్కొన్న తొలి బంతినే స్టాండ్స్‌కు పంపిన పడిక్కల్ పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ ఇద్దరి జోరుకు పవర్ ప్లేలో ఆర్‌సీబీ 61/1 స్కోరు చేసింది. ఏడో ఓవర్లో స్పిన్నర్ చహల్‌కు పడిక్కల్ రెండు సిక్సర్లతో స్వాగతం పలికాడు. జోరు మీద కనిపించిన అతడిని పదో ఓవర్లో హర్‌ప్రీత్ ఔట్ చేసినా పంజాబ్‌కు ఆనందం ఎంతోసేపు నిలవలేదు.

నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన వెంకటేశ్ దూకుడు బ్యాటింగ్ చేశాడు. బ్రార్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు, చహల్ ఓవర్లో రెండు సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించాడు. 31 బంతుల్లో ఐపీఎల్‌లో తన 67వ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న విరాట్.. చహల్ బౌలింగ్‌లో ఆర్యకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయినా. వెంకీ ధాటిని కొనసాగిస్తూ పంజాబ్ బౌలర్లను ముప్పతిప్పలు పెట్టాడు. లోకీ ఫెర్గూసన్ వేసిన 17వ ఓవర్లో లాంగాఫ్, లాంగాన్ మీదుగా భారీ సిక్సర్లు బాదాడు. ఆఖర్లో టిమ్ డేవిడ్ కూడా బౌండరీలతో విరుచుకుపడటంతో ఆర్‌సీబీ ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది.

ఐపీఎల్‌లో విరాట్ కోహ్లీ 500 ప్లస్ రన్స్ చేయడం ఇది తొమ్మిదోసారి. డేవిడ్ వార్నర్ 7సార్లు ఈ ఘనత సాధించి రెండో స్థానంలో ఉన్నాడు. ఆర్‌సీబీ 200 ప్లస్ స్కోరు చేయడం ఇది 44వ సారి. టీ20ల్లో అత్యధిక సార్లు ఈ ఘనత సాధించిన రెండో జట్టు ఇది. భారత్ (50 ) ముందుంది.

టీ20ల్లో అత్యధికంగా 46 సార్లు 200 పైచిలుకు స్కోర్లు ఇచ్చిన జట్టుగా పంజాబ్ కింగ్స్ చెత్త రికార్డు ఖాతాలో వేసుకుంది. ఆర్‌సీబీ (40 సార్లు) రెండో స్థానంలో ఉంది. శ్రేయస్ అయ్యర్ అత్యధికంగా 31సార్లు తన ప్రత్యర్థులకు 200 ప్లస్ స్కోర్లు ఇచ్చిన కెప్టెన్‌గా నిలిచాడు.

## 'సతీ లీలావతి' రివ్యూ.. లావణ్య త్రిపాఠి ఫ్యామిలీ డ్రామా అలరించిందా?




అగ్ర దర్శకురాలు లీలావతి (లావణ్య త్రిపాఠి) కొన్ని కారణాలు వలన మానసిక భయాలతో పెరుగుతుంది. సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) సహాయంతో ఆ భయాల నుంచి బయటపడి అతడినే ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. అయితే మూడేళ్ల తర్వాత సేతు మరో అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని చెప్పి విడాకులు కోరుతాడు. దీంతో లీలా అతడిని ఇంట్లో బంధిస్తుంది. ఆ తర్వాత వారి సంబంధం ఏ మలుపు తిరిగింది? చివరికి ఇద్దరూ విడిపోయారా లేదా కలిశారా?

విశ్లేషణ

సతీ లీలావతి ఈ తరం వైవాహిక జీవితాల్లో పెరుగుతున్న దూరాలు, ఈగోలు, అపార్థాల చుట్టూ తిరిగే కథ. విడాకులు ఇప్పుడు చాలా సాధారణమైపోయిన కాలంలో… బంధాన్ని కాపాడుకోవడం కూడా ఒక బాధ్యత అనే పాయింట్‌తో దర్శకుడు తాతినేని సత్య కథను తీర్చిదిద్దారు. ఆ ఉద్దేశం మంచిదే. కానీ ఆ ఎమోషన్ ని తెరపై ఆసక్తికరంగా మలచడంలో మాత్రం సినిమా పూర్తిగా సక్సెస్ కాలేకపోయింది.

## మహీ ముగిస్తాడా?




చెన్నై: ఐపీఎల్‌లో లీగ్ దశ చివరి దశకు చేరుకున్న వేళ చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ బరిలోకి దిగుతాడా? అనే విషయంపై సస్పెన్స్ పెరుగుతోంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే తొడ కండరాల గాయానికి గురైన 44 ఏండ్ల ధోనీ చెపాక్ స్టేడియంలో ప్రాక్టీస్‌లో పాల్గొంటున్నా.. ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సోమవారం చెపాక్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సొంతగడ్డపై తలపడనున్న చెన్నై గురువారం గుజరాత్ టైటాన్స్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

ఈ సీజన్‌లో చెన్నై వేదికగా జరిగే చివరి పోరు కాబట్టి.. సన్‌రైజర్స్‌పై ధోనీ సర్‌ప్రైజ్ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే అభిప్రాయపడ్డాడు. దాంతో పాటు ఐపీఎల్‌లో ధోనీకి ఇదే చివరి మ్యాచ్ అవుతుందన్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. మహీ తన చివరి ఐపీఎల్ మ్యాచ్‌ను చెన్నైలోనే ఆడతాడని ఆ ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథ్ గతంలో చెప్పారు. ఈ నేపథ్యంలో రైజర్స్‌తో మ్యాచ్‌లో మహీ బరిలోకి దిగి ఆటకు పూర్తిగా వీడ్కోలు చెబుతాడా? లేక ఎప్పట్లానే ఈ విషయంపై సస్పెన్స్‌ను కొనసాగిస్తాడా? అన్నది చూడాలి.

## యూకే టూర్‌కు ఐదుగురు హైదరాబాద్ క్రికెటర్లు

యువ క్రికెటర్లకు అంతర్జాతీయ స్థాయి అనుభవాన్ని అందించే ందుకు హెచ్‌సీఏ ఐదుగురు ఆటగాళ్లను దిలీప్ వెంగ్‌సర్కార్ క్రికెట్ అకాడమీ యూకే టూర్, మాంచెస్టర్ వేదికగా జరిగే క్రికెట్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌కు ఎంపిక చేసింది. అండర్-19 క్రికెటర్లు నిపుణ్‌రెడ్డి, ఉజైర్ అహ్మద్, అండర్-19 ప్లేయర్లు ఆదిత్య వర్ధన్, పి. ప్రిన్స్, ఆయుష్ మల్హోత్రా జులై 11-16 మధ్య వెంగ్‌సర్కార్ క్రికెట్ అకాడమీ టీమ్ తరపున ఇంగ్లండ్‌లోని వివిధ మైదానాల్లో 12 మ్యాచ్‌ల్లో పోటీ పడనున్నారు.

## సినర్ కొత్త చరిత్ర



రోమ్: ప్రపంచ నంబర్ వన్ టెన్నిస్ ఆటగాడు యానిక్ సినర్ సొంతగడ్డపై ఇటాలియన్ ఓపెన్ టైటిల్‌నుకైవసం చేసుకుని సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఇటలీ స్టార్ సినర్ 6-4, 6-4తో కాస్పర్ రూడ్ (నార్వే)ను చిత్తు చేశాడు. దాంతో సినర్ ఏటీపీలోని మొత్తం 9 మాస్టర్స్ 1000 టైటిళ్లు గెలిచి కెరీర్ గోల్డెన్ మాస్టర్స్ పూర్తి చేసిన యంగెస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. అంతేకాకుండా 1976లో అడ్రియానో పనటా తర్వాత ఈ టైటిల్‌ను ముద్దాడిన ఇటలీ ఆటగాడిగా రికార్డులకెక్కాడు. టెన్నిస్ చరిత్రలో నోవాక్ జొకోవిచ్ తర్వాత మొత్తం తొమ్మిది ఏటీపీ మాస్టర్స్ 1000 ఈవెంట్లను గెలుచుకున్న రెండో ఆటగాడిగా సినర్ నిలిచాడు. అలాగే, ఏటీపీ మాస్టర్స్ 1000 టోర్నీల్లో తన వరుస విజయాల రికార్డును 34 మ్యాచ్‌లకు పొడిగించాడు.

## సాత్విక్-చిరాగ్ రజతంతో సరి

బ్యాంకాక్: భారత డబుల్స్ స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో రజతంతో సరిపెట్టారు. ఈ సీజన్‌లో ఆడిన తొలి ఫైనల్లో టైటిల్ కోసం అద్భుతంగా పోరాడినా.. నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకొని ఆశలు రేపినా చివరకు రన్నరప్‌తోనే తిరిగొచ్చారు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ తుదిపోరులో ప్రపంచ 4వ ర్యాంకర్ సాత్విక్ -- చిరాగ్ ద్వయం 12-21, 23-25 తేడాతో లియో రాలీ కర్నాండో- డేనియల్ మార్టిన్ (ఇండోనేషియా) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి గేమ్‌లో భారత జోడీ ఆరంభం నుంచే లయ తప్పి వరుస తప్పిదాలు చేసింది. కానీ, రెండో గేమ్‌లో మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. ఇండోనేషియా షట్లర్ మార్టిన్ తన పదునైన స్మాష్‌లతో భారత డిఫెన్స్‌ను పరీక్షించగా.. సాత్విక్ -- చిరాగ్ గట్టి పోటీ ఇస్తూ స్కోరును 5-5తో సమం చేశారు. ఆ తర్వాత చిరాగ్ కొట్టిన అద్భుతమైన నెట్ రిటర్న్‌తో 7-5తో ఆధిక్యం అందుకున్న భారత జోడీ 11-9తో విరామానికి వెళ్లింది. అయితే ఇండోనేసియా ద్వయం 14-14తో స్కోరు సమం చేసింది. ఇరు జంటలూ 19-19తో నిలిచిన దశలో ఆట అత్యంత ఉత్కంఠగా సాగింది. ఇండోనేషియా జోడీ వరుసగా మ్యాచ్ పాయింట్లపై నిలిచినా సాత్విక్-చిరాగ్ అద్భుతమైన డిఫెన్స్‌తో నాలుగు సార్లు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంటూ స్కోరును 23-23తో సమం చేసింది. అయితే ఐదో మ్యాచ్ పాయింట్ వద్ద మార్టిన్ కొట్టిన పవర్‌ఫుల్ షాట్‌ను రిటర్న్ చేసే క్రమంలో షటిల్‌ను నెట్‌కు కొట్టిన భారత జోడీ మ్యాచ్ కోల్పోయింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609